PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 119 | విజయవాడ, ఆదివారం 30 నవంబర్ 2025 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 30 November 2025 | Rs

ఎస్ఐఆర్ ఆపాలి

- ఎన్నికల కమిషన్‌కు సిపిఎం డిమాండ్

6

పెంచలయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

శ్రీలంకలో అత్యవసర పరిస్థితి

- దిత్వా తుపానులో 153 మంది మృతి • మరో 191 మంది గల్లంతు

కొలంబో శివారు వెల్లంపిటియాలో వరద నీటిలో చిక్కుకున్న ప్రజలను రక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న సహాయక సిబ్బంది

కొలంబో : దిత్వా తుపాను కలగచేసిన బీభత్సం, విధ్వంసం నేపథ్యంలో శ్రీలంక అధ్యక్షుడు అనురా దిసనాయకె దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. తుపాను కారణంగా ఇప్పటివరకు 153 మంది మరణించారు. మరో 191 మంది ఆచూకీ తెలియరాలేదు. దేశవ్యాప్తంగా 5 లక్షల మందికి పైగా ప్రజలు తుపాను ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారు. ఇప్పటివరకు 800 సహాయ శిబిరాలకు దాదాపు 80వేల మందిని తరలించారు. వేలాదిమంది పోలీసులు, నావికా సిబ్బంది,సైనిక బలగాలు ప్రజలకు ఆహారాన్ని పంపిణీ చేస్తున్నాయి. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. గత దశాబ్ద కాలంలో ఇంతటి తీవ్రమైన వరదలను ఎన్నడూ చూడలేదని బాధితులు పేర్కొంటున్నారు. కొలంబోకి కేవలం 20కిలోమీటర్ల దూరంలో కూడా వరద పరిస్థితి భయంకరంగా వుంది. ఇళ్ళన్నీ నీట మునిగి, రాత్రంతా అంధకారంలో వుండాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ఆదివారం కూడా కుండపోత వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో వరద పరిస్థితి ఇంకా భయానకంగా మారవచ్చని భయపడుతున్నారు.

భారత్ చేయూత

ఆపరేషన్ సాగర్ బంధు కింద, శనివారం భారత్ దాదాపు 12 టన్నుల సహాయ సామాగ్రిని పంపించింది. 80 జాతీయ విపత్తు నిర్వహణా దళాలను తరలించింది. ఐఎన్ఎస్ విక్రాంత్‌లో రెండు చేతక్ హెలికాప్టర్లను మొహరించి వుంచింది. విమానాశ్రయంలో చిక్కుండిపోయిన ప్రయాణికులకు ఆహారం, నీరు సహా అన్ని రకాల సాయాన్ని భారత హై కమిషన్ కార్యాలయం అందచేసింది.

తుపాను కారణంగా విమాన రాకపోకలకు అంతరాయం కలగడంతో మూడు రోజులుగా దాదాపు 300మంది భారతీయులు కొలంబోలో చిక్కుకుపోయారు. బండారునాయకె అంతర్జాతీయ విమానాశ్రయంలో భారత ప్రభుత్వం ఎమర్జెన్సీ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసింది.

తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు

దిత్వా తుపాను నెమ్మదిగా తమిళనాడు తీరం వైపుగా కదులుతోంది. ఆదివారం తెల్లవారు జామునకు ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి దిశగా కదిలే అవకాశం వుంది. ఈ ప్రభావం కారణంగా, శనివారమంతా భారీగా వర్షాలు కురుస్తునే వున్నాయి. ఆదివారం కూడా ఇదే పరిస్థితి వుంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం అప్రమత్తంగా వుంది. 28 విపత్తు నిర్వహణా బృందాలను సన్నద్ధం చేసింది.

దక్షిణ కోస్తా, రాయలసీమకు భారీ వర్షాలు 2

ప్రాణ నష్టం లేకుండా చర్యలు

- 'దిత్వా' తుపానుపై హోంమంత్రి అనిత సమీక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దిత్వా తుపాను తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రాణనష్టం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను హోం, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. తుపాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఆది, సోమవారాల్లో ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. సహాయక చర్యల కోసం ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను పంపించాలని ఆదేశించారు. విపత్తుల నిర్వహణ సంస్థ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101ను సంప్రదించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఉండేవారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. విరిగిన చెట్లు తొలగించడం, విద్యుత్ అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

రహదారుల కోతపై దృష్టి సారించాలి : మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

తుపాను నేపథ్యంలో నెల్లూరు, చిత్తూరు, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో రహదారులకు గండ్లు పడటం, కోతకు గురికావడం వంటి అంశాలపై దృష్టి పెట్టడంతోపాటు అప్రమత్తంగా వ్యవహరించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మరో సమీక్షలో అధికారులను ఆదేశించారు. రాబోయే 24 గంటలపాటు ఈ మూడు జిల్లాలకు ఫ్లాష్‌ఫ్లడ్స్ ప్రమాదం పొంచి ఉన్నందున మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. బలహీనంగా ఉన్న కల్వర్టులు, వంతెనలు కోతకు గురయ్యే అవకాశం ఉన్న రహదారుల విషయంలో ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

ధాన్యం తడవకుండా చర్యలు : సిఎస్

తుపాను నేపథ్యంలో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకునేలా రైతులను అప్రమత్తం చేయాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అప్రమత్తం చేశారు. మంగళవారం వరకు మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలను సహాయ శిబిరాలకు తరలించడానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలు

- 2న నెల్లూరు జిల్లా బంద్
- అశ్రునయనాల మధ్య పెంచలయ్య అంత్యక్రియలు
- గంజాయి ముఠాలను అరికట్టాలి : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి -ప్రతినిధి నెల్లూరు

గంజాయి ముఠా చేతిలో అత్యంత దారుణంగా హత్యకు గురైన ప్రజాకళాకారుడు, సిపిఎం నాయకుడు కె.పెంచలయ్యకు అశ్రు నయనాల మధ్య శనివారం అంత్యక్రియలు జరిగాయి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మాదక ద్రవ్యాలకు, గంజాయికి వ్యతిరేకంగా సిపిఎం పోరాటాన్ని కొనసాగిస్తుందని వి.శ్రీనివాసరావు ప్రకటించారు. పెంచలయ్య హత్యకు నిరసనగా ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దినం పాటించాలని, డిసెంబర్ రెండున నెల్లూరు జిల్లా బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా మూడు రోజులపాటు నిరసన దినం పాటించాలని కోరారు. దీనికి సిపిఐ, టిడిపి, వైసిపి, కాంగ్రెస్ మద్దతు ప్రకటించాయి.

గంజాయి ముఠా చేతిలో పెంచలయ్య శుక్రవారం దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఆయన మృతదేహానికి శనివారం ఉదయం నెల్లూరు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. వి.శ్రీనివాసరావు, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జనసేన నాయకులు గునుకుల కిషోర్ తదితరులు పెంచలయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. హంతకులను అరెస్ట్ చెయ్యాలని, పెంచలయ్య ఆశయాలు కొనసాగిస్తామని సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున నినదించారు. ఆస్పత్రి మార్చురీ నుంచి ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు.

అనంతరం పెంచలయ్య అంతిమయాత్ర మధ్యాహ్నం 3.30 గంటలకు నెల్లూరు నగరంలోని ఆర్‌డిటి కాలనీలోని ఆయన నివాసం నుంచి ప్రారంభమైంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఆయన భౌతికకాయంపై అరుణ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, స్థానికులు వందలాది మంది అంతిమయాత్రలో పాల్గొన్నారు. పేదల కోసం పెంచలయ్య పనిచేశారని, అటువంటి వ్యక్తిని హత్య చేయడం దారుణమని ప్రజలు కన్నీరుమున్నీరయ్యారు. ఆర్‌డిటి కాలనీ నుంచి సుందరయ్య కాలనీ, పడారుపల్లి, భక్తవత్సల నగర్, మాగుంట లేవుట్, విజయమహల్ గేటు మీదుగా పెన్నా నది తీరంలోని బొడిగాడితోట వరకు అంతిమయాత్ర సాగింది. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.

ఇకపై ఎక్కడా ఇలాంటి ఆగడాలు సాగనివ్వం : వి శ్రీనివాసరావు

గంజాయి ముఠాను ఎదుర్కొనే క్రమంలోనే పెంచలయ్య హత్యకు గురయ్యారని వి.శ్రీనివాసరావు అన్నారు. నెల్లూరుతోపాటు రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి ముఠాల ఆగడాలు సాగనివ్వబోమని హెచ్చరించారు. ప్రభుత్వం ఇలాంటి వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. పోలీసుల భయం లేకపోవడంతోనే పట్టపగలు ప్రజానాయకుడిని అత్యంత దారుణంగా హత్య చేశారన్నారు. గంజాయిని తరమేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. పోలీసు వ్యవస్థకే ఇది సవాల్ అని పేర్కొన్నారు. పెంచలయ్య కుటుంబానికి సిపిఎం పూర్తిగా అండగా ఉంటుందని, ఆయన పిల్లల చదువుకు, ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కోవడానికి సాయపడుతుందని భరోసా ఇచ్చారు.

3 ప్రాంతీయ జోన్లు

- రాష్ట్రాభివృద్ధే లక్ష్యం : సిఎం చంద్రబాబు
- టిడిపి కార్యాలయంలో ప్రజల నుంచి వినతుల స్వీకరణ

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో శనివారం ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సమయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో చంద్రబాబు కొంతసేపు మాట్లాడారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. అందుకనుగుణంగా రాష్ట్రంలో మూడు ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రాజధాని అమరావతి పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీ పరిష్కరిస్తామని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ ఉందని, తనతో వారు సమావేశమైన తరువాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందన్నారు. రెండో దశ భూ సమీకరణ వల్ల రైతులకే ఉపయోగమని, ఈ అంశాన్ని వారికి వివరించానని తెలిపారు. అమరావతి మున్సిపాల్టీగా మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారని తెలిపారు. రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు అంశాన్ని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించానని తెలిపారు. దీనిపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం నియమించిన త్రిసభ్య కమిటీ నిరంతరం వారితో సంప్రదింపులు జరుపుతోందన్నారు.

రాజధాని రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జెఎసిగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలూ పరిష్కరిస్తామన్నారు. రాజధాని చుట్టుపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తానని తెలిపారు. రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సిఆర్‌డిఎ) అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు. భూములు త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా లంచం డిమాండ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల నాటికి పూర్తిచేసే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు.

2029 ఎన్నికల అజెండాగా శిక్షణ తరగతులు

పార్టీ కార్యకర్తలకు డిసెంబర్ 1వ తేదీ నుంచి నిర్వహించే శిక్షణ తరగతులు 2029 ఎన్నికల అజెండాగా ఉండాలని చంద్రబాబు చెప్పారు. గ్రీవెన్స్ అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న నేతలతో ఆయన సమావేశమయ్యారు. కొత్తతరం నాయకుల్ని తయారు చేయాలని చెప్పారు. ప్రత్యర్థుల ఎత్తుగడల్ని ముందే పసిగట్టే విధంగా యంత్రాంగం తయారు కావాలని చెప్పారు. పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్ దిశానిర్దేశం తర్వాత పార్టీ కార్యకర్తల సమావేశాలు, ప్రజావేదికల్లో 5 శాతం పురోగతి కనిపించిందని తెలిపారు. కుప్పం, మంగళగిరి, వినుకొండ, పాలకొల్లు, గజపతినగరం నియోజకవర్గాల్లో అమలవుతున్న క్యాడర్ ఎంపవర్‌మెంట్ విధానం అన్ని నియోజకవర్గాల్లో అమలు కావాలని ఆదేశించారు.

అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లల్లో తీసుకెళుతున్నప్పుడు వనరుల సృష్టి అవసరమని చెప్పారు. పోలవరం వంటి ప్రాజెక్టులు పూర్తయితే సాగునీటి లభ్యత పెరిగి సాగు విస్తీర్ణం పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో వ్యవసాయ, అనుబంధ పంటలకు మార్కెటింగ్ సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వ్యవహారంపై త్వరలో తానే స్వయంగా మాట్లాడతానని తెలిపారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పిఎ వ్యవహారంపై ఈ సందర్భంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. మహిళల విషయంలో నేతలు, పార్టీ శ్రేణులు, మంత్రులు, సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మహిళలకు సంబంధించిన విషయంలో ఆరోపణలు వచ్చిన వ్యక్తిని నిజనిర్ధారణ అయ్యేవరకూ పక్కనపెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, కార్యాలయ కార్యదర్శి పి అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్‌తో మహిళ మృతి

- విజయనగరంలో కలకలం

ప్రజాశక్తి- చీపురుపల్లి

స్క్రబ్ టైఫస్ వైరస్‌తో విజయ నగరం జిల్లా చీపురుపల్లి మండలం మెట్టపల్లికి చెందిన చందక రాజేశ్వరి (36) మృతి చెందారు. ఆమె భర్త చందక సూర్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. రాజేశ్వరి గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతూ ఉండడంతో చీపురుపల్లిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్యం కుదుటపడకపోవడంతో మరో ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. స్క్రబ్ టైఫస్ సోకిందని వైద్యులు తెలిపారని సూర్యనారాయణ చెప్పారు. పరిస్థితి విషమించి తన భార్య మృతి చెందారని చెప్పారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



శ్రీ, శ్రీమతి వి.వి.కే.సురేష్ గారు
(HGA, ఎల్ఐసి, బ్రాంచి ఆఫీస్ 688, గుంటూరు మరియు మచిలీపట్నం డివిజన్,
మాజీ సంయుక్త కార్యదర్శి, (ICEU)

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసిలో 35 సంవత్సరాలకు పైగా విశిష్ట సేవలందించి ది.30-11-2025న ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా... కామ్రేడ్ వి.వి.కే.సురేష్ గారికి (HGA, ఎల్ఐసి, బ్రాంచి ఆఫీస్ 688, గుంటూరు మరియు మచిలీపట్నం డివిజన్, మాజీ సంయుక్త కార్యదర్శి, (ICEU) శుభాభినందనలు తెలుపుతూ... వారి భావి జీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ...

ఎల్ఐసి - గుంటూరు 688 టీమ్
ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ICEU) - మచిలీపట్నం డివిజన్.
ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ICREA) - మచిలీపట్నం డివిజన్.
కె.ఎస్.లక్ష్మణరావు, శాసనమండలి మాజీ సభ్యులు.
సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (CITU).
మరియు బంధు మిత్రులు.

ఆదర్శమూర్తికి అశ్రుతాంజలి

కామ్రేడ్ గాదె సుబ్బారెడ్డి గారు
జననం : 16-7-1956 మరణం : 30-11-2024

ఒక సిద్ధాంతం ... ఒక జీవన సరళి... మనసులు గెలిచింది... మనతో నిలిచింది
ఈ నాలుగు మాటలకు నిలువెత్తు నిదర్శనం.... కామ్రేడ్ గాదె సుబ్బారెడ్డి
మీరు మా నుండి దూరమైనా మీ ఆదర్శం...మీ జ్ఞాపకాలు మా మదిలో పదిలం...

భార్య : గాదె శివలీల

కుమార్తెలు - అల్లుళ్లు
మేడగం శిరీష - శ్రీకాంత్ రెడ్డి
జెట్టి ఆషాదేవి - శివ నాగేంద్రరెడ్డి

మనవలు - మనవరాళ్ళు
శ్రీ నందన్‌రెడ్డి
కీర్తి నాగ శరణ్య

ప్రజలకు సినిమా అందుబాటులో ఉండాలి

- డివైఎఫ్ఐ చర్చాగోష్టిలో వక్తలు
- ప్రభుత్వాల తీరు వల్లే పైరసీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజలకు సినిమా అందుబాటులో ఉండాలని, వందల కోట్లు వెచ్చించి సినిమా తీస్తున్నామనే పేరుతో టికెట్ల ధరలు ఇష్టం వచ్చినట్లు పెంచుతున్నారని, దీనివల్ల వినోద సాధనమైన సినిమా సామాన్యులకు దూరమై ఇమ్మడి రవిలాంటి పైరసీ చేసేవాళ్లు హీరోలుగా మార్కెట్లోకి వస్తున్నారని డివైఎఫ్ఐ చర్చాగోష్టిలో పలువురు వక్తలు పేర్కొన్నారు. 'సినిమా పైరసీ- ప్రేక్షకులపై భారాలు- ఐబొమ్మ' అనే అంశంపై డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన శనివారం ఉదయం విజయవాడ బాలోత్సవ భవన్లో చర్చాగోష్టి జరిగింది. ఈ సందర్భంగా నెల్లూరులో హత్యకు గురైన పెంచలయ్యకు నివాళి అర్పించారు. అనంతరం డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము అధ్యక్షతన జరిగిన చర్చలో రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడారు. మల్టీప్లెక్స్ల పేరుతో సినిమా టికెట్ల ధరలు ఇష్టం వచ్చినట్లు పెంచుతున్నారని, దీనికి ప్రభుత్వాలు కూడా సహకరిస్తున్నాయని విమర్శించారు. వీటికితోడు మల్టీప్లెక్స్లలో ఏది తినాలన్నా వందల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోందని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా పార్కింగు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విలన్లనే హీరోలుగా చూపిస్తూ సినిమాలు తీస్తున్నారని, దీనివల్ల గంజాయి అమ్మకందారులు కూడా హీరోలుగా చలామణి అవుతున్నారని అన్నారు. సినిమా సామాన్యులకు అందుబాటులో లేకుండా చేయడం వల్లే ఐబొమ్మ రవి వంటి వాళ్లు పుట్టుకొచ్చారన్నారు. ప్రభుత్వాలు స్పందించి సినిమా టికెట్ల ధరలు తగ్గించి, మల్టీప్లెక్స్లలో దోపిడీని నిలువరించాలని కోరారు.

విజయవాడ బాలోత్సవ భవన్లో చర్చాగోష్టిలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి రామన్న

డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము మాట్లాడుతూ.. మధ్యతరగతి ప్రజలకూ సినిమా దూరమైందని పేర్కొన్నారు. ఐబొమ్మ రవిని ఎన్కౌంటర్ చేయాలనడం అప్రజాస్వామికమని అన్నారు. అసలు అలాంటివాళ్లు ఎందుకు పుట్టుకొస్తున్నారనేది ఇప్పుడు చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సాహిత్యరంగ ప్రముఖులు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. సినిమా రంగంలో హీరోలు అనాలోచితంగా పాత్రలు వేస్తూ వాటినే హీరోయిజంగా చూపిస్తుండటంతో వాటిని చూసి యువత కూడా చెడిపోతోందని అన్నారు. సినీ ప్రముఖులు కళింగ రాజు మాట్లాడుతూ.. రౌడీలు, దోపిడీ దొంగల పాత్రలను హీరోలతో చేయించడం వల్లే అదే హీరోయిజం అనుకుంటున్నారని, వాటిని నిరోధించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర నాయకులు దయా రమాదేవి మాట్లాడుతూ.. తాము వందల కోట్లు పెట్టి సినిమా తీస్తున్నామని చెప్పి టికెట్ల ధరలు పెంచుకుంటున్నారని, అదే సమయంలో సినీరంగంలో పనిచేసే కార్మికులు తమకు వేతనాలు అందడం లేదని సమ్మెకు దిగారని తెలిపారు. అంటే కనీస వేతనాలు కూడా లేకుండా వందల కోట్ల పేరుతో దోపిడీ చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళారంగ ప్రముఖులు గుండు నారాయణరావు, పిడిఎస్యు నాయకులు రాజేష్, పిటిఎల్ నాయకులు సూర్యారావు, జనవిజ్ఞాన వేదిక నాయకులు శ్రీనివాస్, ప్రముఖులు వి నాగరాజు, షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్లు తేజ, లక్ష్మణ్, సోషల్ మీడియా నాయకులు సుభాషిణి, క్రీడాకారులు కె స్వామి, సిఐటియు నాయకులు సోమేశ్వరరావు, టిఎస్ఎఫ్ఎ నాయకులు భార్గవ్ తదితరులు మాట్లాడారు.

ధర్నాలో మాట్లాడుతున్న రామకృష్ణ

పెంచలయ్య హత్య కారకులను కఠినంగా శిక్షించాలి

- సిపిఎం ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రజానాట్యమండలి కళాకారుడు, సిపిఎం కార్యకర్త కె.పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం తాడేపల్లి గూడెం పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో బ్రహ్మానందరెడ్డి మార్కెట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించకపోవడంతో మద్యం, డ్రగ్స్ వంటి వ్యసనాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా వివిధ కళారూపాలతో ప్రజలను చైతన్యపరుస్తున్న యువ కళాకారుడు పెంచలయ్యను నడిరోడ్డుపై దారుణంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హత్యకు కారకులైన గంజాయి ముఠాను గుర్తించి, వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి పోతు శ్రీనివాస్ మాట్లాడుతూ... పెంచలయ్య మృతి పార్టీకి, కళారంగానికి తీరనిలోటన్నారు. సిఐటియు పట్టణ కన్వీనర్ జవ్వాది శ్రీను, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంద్రజపై దాడి చేసిన వారిని శిక్షించాలి

- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సత్యసాయి జిల్లా మంగాపురం గ్రామంలో అంగన్వాడీ హెల్పర్ ఇంద్రజపై దాడిచేసిన టిడిపి కార్యకర్తలు శ్రీనివాసులు, విష్ణు, ఓబయ్యను తక్షణమే అరెస్టు చేయాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి బేబిరాణి, కె సుబ్బరావమ్మ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్లుగా పనిచేస్తున్న హెల్పర్పై రాజీనామా చేయాలని ఒత్తిడి చేయడం, అధికార పార్టీ అండతో ఆమెపై విచక్షణ కోల్పోయి దాడి చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని, అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

సూత్రధారి అరవ కామాక్షి

- పోలీస్ కస్టడీలో పెంచలయ్య హంతకులు
- నిందితుల దాడిలో గాయపడ్డ కానిస్టేబుల్
- పోలీసుల కాల్పుల్లో హంతకుడు జేమ్స్కు గాయాలు

ప్రజాశక్తి- ప్రతినిధి నెల్లూరు

ప్రజాగాయకుడు, సిపిఎం నాయకుడు కె.పెంచలయ్య హత్యకు సూత్రధారి అరక కామాక్షి అని నెల్లూరు రూరల్ డిఎస్పి జి.శ్రీనివాసరావు తెలిపారు. ఆమె ఆర్డిటి కాలనీలో గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 14 మందికి సుపారీ ఇచ్చి హత్యకు పథకం పన్నినట్లు గుర్తించామని తెలిపారు. పోలీసుల కస్టడీలోని ఆరుగురు నిందితులు ఉన్నట్టు సమాచారం. హంతకుల కోసం నెల్లూరు రూరల్ డిఎస్పి జి.శ్రీనివాసరావు నేతృత్వంలో పోలీసులు శుక్రవారం రాత్రి నుంచి గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం తెల్లవారు జామున కోవూరు సమీపంలోని సుగర్ ఫ్యాక్టరీ వద్ద హంతకులు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు అక్కడకు వెళ్లి వారిని పట్టుకోవడానికి ప్రయత్నించారు. వారు పోలీసులపై కత్తితో దాడి చేయడంతో కానిస్టేబుల్ ఆదినారాయణకు రెండు చోట్ల గాయాలయ్యాయి. వెంటనే నెల్లూరు రూరల్ సిఐ వేణు రెండు రౌండ్లు కాల్పులు జరపగా ప్రధాన హంతకుడు జేమ్స్ కాలికి గాయమైంది. ఆయనను, గాయపడిన పోలీసును పోలీసులు నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసుల కస్టడీలో ఆరుగురు ఉన్నట్టు సమాచారం. కాగా, హత్యకు గురైన పెంచలయ్య శరీరం మొత్తం కత్తిపోట్లతో నిండిపోయాయి. పోస్టుమార్టం చేసిన వైద్యులు, మృతదేహాన్ని చూసిన ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు.

దగ్ధమైన జేమ్స్ ఇంట్లోని సామాన్లు

హంతకుడు జేమ్స్ ఇంటిని దగ్ధం చేసిన స్థానికులు

పెంచలయ్య హత్యను నగర ప్రజలు తీవ్రంగా ఖండించారు. డ్రగ్స్కు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆయనను దారుణంగా హత్య చేయడం పట్ల స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రధాన హంతకుడు జేమ్స్ ఇంటిని వారు దగ్ధం చేశారు. నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలోని ఆర్డిటి కాలనీలో పెంచలయ్య ఉంటున్న వీధిలోనే జేమ్స్ కుటుంబం ఉంటోంది. జేమ్స్ అక్క అరవ కామాక్షి గంజాయి, మాదక ద్రవ్యాలు, దొంగతనాలకు యువకులను ప్రోత్సహిస్తోంది. పెంచలయ్య తన స్నేహితులతో కలిసి గంజాయి అమ్మకాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. కామాక్షి తమ కాలనీకి రావద్దంటూ స్థానికులు నిర్ణయం చేశారు. దీంతో, కక్ష పెంచుకున్న జేమ్స్ మరికొందరితో కలిసి పెంచలయ్యను హత్య చేశారని స్థానికులు నిర్ధారణకు వచ్చారు. శుక్రవారం ఆయన ఇంటికి నిప్పుపెట్టారు. జేమ్స్ను తమ ప్రాంతానికి రానివ్వబోమని తేల్చి చెప్పారు. గంజాయిని అమ్మవద్దంటే చంపేస్తారా? అంటూ స్థానిక మహిళలు, యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నండూరి వర్ధంతి కార్యక్రమంలో సిఐటియు జాతీయ మహాసభ పోస్టర్ను ఆవిష్కరిస్తున్న సిహెచ్.నర్సింగరావు తదితరులు

నండూరి ఆశయాలను కొనసాగిస్తాం

- సిఐటియు జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

నండూరి ప్రసాదరావు ఆశయాలను కొనసాగిస్తామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. సిఐటియు రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి నండూరి ప్రసాదరావు 24వ వర్ధంతి కార్యక్రమం శనివారం విశాఖ జగదాంబ వద్ద గల సిఐటియు కార్యాలయంలో జరిగింది. తొలుత నండూరి చిత్రపటానికి సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కెఎస్వి.కుమార్తో కలిసి సిహెచ్.నర్సింగరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచి నండూరి ప్రసాదరావు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారన్నారు. సిఐటియు ఆవిర్భవించినప్పుడు ఆంధ్ర రాష్ట్రానికి మొట్టమొదటి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారని, విశాఖ కార్మికోద్యమంతో ఆయనకు ఎనలేని అనుబంధముందని గుర్తు చేశారు. షిప్యార్డు, బిహెచ్పివి, ఆంధ్ర యూనివర్సిటీ, స్టీల్ప్లాంట్ వంటి పరిశ్రమలలో యూనియన్ ఏర్పాటు, అభివృద్ధిలో ప్రముఖ పాత్ర నిర్వహించారన్నారు. ఆయన మరణానంతరం విశాఖ జగదాంబ సెంటర్లో సిఐటియు కార్యాలయాన్ని ఆయన పేరు మీద ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. 2000 సంవత్సరంలో విశాఖలో సంఘం అఖిల భారత మహాసభ నిర్వహించాలని ఆయన ప్రయత్నించారని, అప్పటి పరిస్థితుల రీత్యా అది సాధ్యం కాలేదన్నారు. ఆయన ఆకాంక్ష ప్రకారం నేడు సిఐటియు 18వ అఖిల భారత మహాసభకు విశాఖ ఆతిథ్యమివ్వడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ మహాసభ డిసెంబర్ 31 నుంచి జనవరి నాలుగు వరకు విశాఖపట్నంలో జరుగనుందని, 1600 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. మహాసభ చివరి రోజు లక్ష మందితో భారీ కార్మిక ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. మహాసభ సందర్భంగా డిసెంబరు 27 నుంచి వారం రోజులు పాటు శ్రామిక ఉత్సవ్ పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు, కెఎం.కుమార్ మంగళం, ఎం.సుబ్బారావు, పి.వెంకటరావు, వై.రాజు, ఎం.సూరీడు, జి..పోలేశ్వరరావు, రవిబాబు, రమణ పాల్గొన్నారు.


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణరెడ్డి, వేదికపై సిహెచ్.నర్సింగరావు తదితరులు

వ్యాపార వస్తువుగా ఆరోగ్య హక్కు

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో తీవ్ర నష్టం
- ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కో - కన్వీనర్ లక్ష్మణరెడ్డి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్రంలోని పది ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేయడం వల్ల పేద ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కో - కన్వీనర్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. పిపిపి పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వివిధ రాజకీయ పార్టీలు, పౌర సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ద్వారా ఆరోగ్య హక్కును వ్యాపార వస్తువుగా మార్చే ప్రమాదం ఉందన్నారు. పిపిపి విధానం ప్రైవేటీకరణకు కొత్త ముసుగు అని చెప్పారు. ఈ విధానం అమలయితే ప్రజల జీవితం, ఆరోగ్యం, విద్య ప్రమాదంలో పడతాయని, ఉద్యోగ నియామకాలలో రిజర్వేషన్లు అమలు కావని, సామాజిక న్యాయానికి తిలోదకాలిస్తారని తెలిపారు. పది మెడికల్ కళాశాలలకు చెందిన దాదాపు 600 ఎకరాల భూమి, కొన్ని లక్షల చదరపు అడుగుల నిర్మాణాలు బడా వైద్య సంస్థల పాలవుతాయన్నారు. ఆరోగ్య వ్యవస్థ మానవత నుంచి వ్యాపార ధోరణికి మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, పౌర సంస్థలు, విద్యార్థి, యువజన సంఘాలను కలుపుకుని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని చెప్పారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.బాల మోహన దాస్ మాట్లాడుతూ... విద్య, వైద్యం పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలని, ఆరోగ్యం ప్రజల హక్కు అని చట్టపరంగా ప్రకటించాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగానికి బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని కోరారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో 30 సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యను, ఆస్పత్రులను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. యోగాంధ్రలాంటి ఈవెంట్లకు ప్రభుత్వం రూ. వేలాది కోట్లు ఖర్చు చేస్తోందని, అభివృద్ధి పేరుతో బడా కంపెనీలకు వందలాది ఎకరాలను 99 పైసలకే ధారాదత్తం చేస్తోందని తెలిపారు. పేదలు రుణగ్రస్తులవడానికి వైద్యం వ్యయం పెరగడం కారణమన్నారు. ఆమ్ ఆద్మీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రమేష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్, కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.సుధాకర్, సిపిఐ (ఎంఎల్) ప్రజాపోరు నాయకులు కె.మహిత, లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ డాక్టర్ ఎన్విఎన్.దుర్గా ప్రసాదరావు, ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, పౌర గ్రంథాలయ పరిరక్షణ సమితి నేత బిఎల్.నారాయణ, పీపుల్స్ ఫర్ ఇండియా నేత ఎవిఆర్కె.మూర్తి, కెవిపిఎస్ నాయకులు టి.చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.వెంకట రమణ, నివాస్ అధ్యక్షులు పి.నారాయణమూర్తి పాల్గొన్నారు.

దక్షిణ కోస్తా, రాయలసీమకు భారీ వర్షాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దిత్వా తుపాను ప్రభావంతో రానున్న రెండు రోజులు దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ తెలిపారు. నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర శ్రీలంక మీదుగా కొనసాగుతున్న దిత్వా తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 10 కిలోమీటర్ల వేగంతో ఉత్తరం వైపునకు కదులుతుందని శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణిస్తూ ఆదివారం తెల్లవారుజాముకు ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దానికి ఆనుకుని ఉన్న దక్షిణకోస్తాంధ్ర తీరాల సమీపంలోకి చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. తమిళనాడు - పుదుచ్చేరి తీరప్రాంతం నుంచి నైరుతి బంగాళాఖాతం వైపు శనివారం అర్ధరాత్రి నాటికి 60 కిలోమీటర్లు, ఆదివారం ఉదయానికి 50 కిలోమీటర్లు, సాయంత్రానికి 25 కిలోమీటర్లు కనీస దూరంలో కేంద్రీకృతమై ఉండే అవకాశం ఉందన్నారు. కోస్తా తీరం వెంబడి గంటకు 45-65 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. తుపాను ప్రభావంతో ఆదివారం ప్రకాశం, నెల్లూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టిఆర్ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. సోమవారం ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఏలూరు, ఎన్టిఆర్, పల్నాడు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరువర్షాలు పడే అవకాశం ఉంద న్నారు. ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.

ఉత్సాహంగా బాలోత్సవం 3.0

- విజ్ఞాన, నృత్య, క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - యంత్రాంగం

బాలోత్సవం 3.0 పిల్లల పండుగ తూర్పుగోదావరి, కృష్ణా, ఉమ్మడి గుంటూరు, కడపలో శనివారం ఉత్సహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది. విజ్ఞాన, నృత్య, క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఎస్కెవిటి డిగ్రీ కళాశాలలో మూడవ గోదావరి బాలోత్సవంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ... విద్యాబోధనతో పాటు పిల్లల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచే కళలు, సాంస్కృతిక రంగాలపై మక్కువ చూపేలా ప్రోత్సహించాలన్నారు. ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి మాట్లాడుతూ... ప్రస్తుత విద్యావిధానంలో మూసతత్వం వల్ల ఎక్కువ మార్కులు సాధించడమే పిల్లవాడి ప్రతిభకు గీటురాయిగా మారిపోయింద న్నారు. తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమలరావు మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యార్థులంతా మొబైల్స్తో కుస్తీ పడుతుండటంతో విద్యార్థుల్లో సృజనాత్మకత వెలుగులోకి రావడం లేదన్నారు. కృష్ణా జిల్లా ఉయ్యూరు బాలోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు పాల్గొన్నారు. బాలబాలికల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారికి సరైన పద్ధతిలో తర్ఫీదునిస్తే వారిలో ఉన్న కళాత్మక గుణం వెలుగు చూస్తుందన్నారు. శ్రీనివాస విద్యాసంస్థల అధినేత పరుచూరి శ్రీనివాసరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పి మనోహర్ కుమార్ పాల్గొన్నారు. గుడివాడలో మాంటిస్సోరి హైస్కూల్లో నిర్వహించిన బాలోత్సవంలో జిల్లా సివిల్ జడ్జి గాయత్రి పాల్గొన్నారు. మంగళగిరి-తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో మూడవ పిల్లల పండుగ గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలోని అరవింద మోడల్ స్కూల్లో నిర్వహించారు. రోటరీ డిస్ట్రిక్ చైర్ క్లబ్ అడ్మినిస్ట్రేషన్ అన్నే రత్నప్రభాకర్ ఈ పండుగను ప్రారంభించారు. జాతీయ పతాకాన్ని రత్నప్రభాకర్, బాలోత్సవ పతాకాన్ని అమరావతి బాలోత్సవ కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ ఆవిష్కరించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ... 2017లో బాలోత్సవాలు ప్రారంభం కాగా ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 50 చోట్ల జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే ఏడాది వంద బాలోత్సవాలతోపాటు పాఠశాలల్లో మాక్ అసెంబ్లీ నిర్వహణకు కృషి చేస్తామన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో మొదటి రోజు నాలుగు వేల మందికి పైగా చిన్నారులు పాల్గొన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరై విద్యార్థుల ప్రదర్శన తీరును అభినందించారు. ఉత్సాహపూరిత వాతావరణంలో విద్యార్థుల ప్రదర్శనలు అభినందనీయమని సినీ నటుడు నరేష్ ప్రత్యేకంగా అభినందించారు. వైఎస్ఆర్ కడప జిల్లా మరియాపురం బాలికల పాఠశాలలోని సివి రామన్ విజ్ఞాన ప్రాంగణంలో కడప బాలోత్సవం నిర్వహించారు. ఉమ్మడి కడప జిల్లాలోని వివిధ పాఠశాల విద్యార్థులు ఇందులో భాగస్వాములయ్యారు. ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తవ్వా సురేష్ పాల్గొన్నారు.

ఒంటరి మహిళకి న్యాయం జరిగేనా?

- మంత్రి పిఎపైనా, కుమారుడిపైనా చర్యలు తీసుకొనేనా?

ప్రజాశక్తి- పార్వతీపురం

ఒంటరి మహిళ చేసిన ఆరోపణల నేపథ్యంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిఎ సతీష్పైనా, ఆమె కుమారుడుపైనా పోలీసులు చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. మంత్రి అనధికార పిఎ సతీష్ను ఉద్యోగం నుంచి తప్పించారు. సిఎంఒ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులను ప్రభావితం చేయకూడదనే పిఎ సతీష్ను ఉద్యోగం నుంచి తప్పించినట్లు మంత్రి సంధ్యారాణి శనివారం ప్రకటించారు. కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇచ్చేందుకు మంత్రి పిఎ సతీష్ ఐదు లక్షల రూపాయలు లంచం తీసుకున్నారని, తనను లైంగికంగా వేధించారని సాలూరు పట్టణానికి చెందిన ఓ ఒంటరి మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వివాదం రచ్చకెక్కింది. ఒంటరి మహిళకు సన్నిహితంగా ఉండే మరో ఉద్యోగిపై మంత్రి పిఎ సతీష్ ఈ నెల 17న దాడి చేయడం కూడా వివాదాస్పదమైంది. ఓ మహిళ భర్త 2020లో కరోనాతో మృతి చెందడంతో ఉద్యోగానికి కారుణ్య నియామకం కింద ఆమె దరఖాస్తు చేసుకున్నారు. 2021లో ఆమెకు కారుణ్య నియామకం కింద పాచిపెంట మండలం పాంచాలి జడ్పి హైస్కూల్లో ఆఫీస్ సబార్డినేట్గా పోస్టింగ్ వచ్చింది. ఈ ఉద్యోగం ఇప్పిస్తాననే మంత్రి పిఎ సతీష్ ఆమె నుంచి ఐదు లక్షల రూపాయలు తీసుకున్నారనేది ఆరోపణ. దానికి సంబంధించిన ఫోన్ పే ఆధారాలు తన వద్ద ఉన్నాయని ఆమె చెపుతున్నారు. సతీష్ తీసుకున్న లంచం డబ్బులు జడ్పి అధికారులకు ఇవ్వలేదని ఉద్యోగంలో చేరిన తర్వాత నిర్ధారణ చేసుకున్న తర్వాత తన డబ్బులు తనకు తిరిగి ఇచ్చేయాలని ఒంటరి మహిళ కోరారు. ఈ నేపథ్యంలో ఆమెకు గుమ్మలక్ష్మీపురంలోని మారుమూల గ్రామమైన పెంగవ ప్రాంతానికి బదిలీ కావడం వివాదాస్పదమైంది. తన బదిలీ అక్రమమని హైకోర్టులో కేసు వేసి విజయం సాధించారు. తీర్పు ఆమెకు అనుకూలంగా రావడంతో సాలూరు ఎంపిడిఒ కార్యాలయంలో జిల్లా అధికారులు పోస్టింగ్ ఇచ్చారు. అక్కడ చేరిన తర్వాత కూడా మంత్రి పిఎ వేధింపు ఆపలేదని, తనకు సహకరించిన ఉద్యోగిపై మంత్రి సంధ్యారాణి పిలిచారని రప్పించి సంధ్యారాణి క్యాంపు కార్యాలయం సమీపంలో ఈ నెల 17న దాడి చేశారని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఒంటరి మహిళ ఆరోపిస్తున్నారు. సతీష్ వ్యవహారంపై మంత్రిని కలిసి విన్నవించినా పట్టించుకోలేదని, పిఎకే మద్దతుగా నిలిచారని, దీంతో, తాను ఎస్పికి ఫిర్యాదు చేసి మీడియాను ఆశ్రయించారని ఆమె చెప్పారు. పిఎ సతీష్తోపాటు మంత్రి కుమారుడు కూడా తనను లైంగికంగా వేధించాడని, వీటికి సంబంధించిన వాట్సాప్ మెసేజ్లను పోలీసులకు అందజేశానని తెలిపారు. పిఎ సతీష్పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఒంటరి మహిళను వైద్య పరీక్షల నిమిత్తం విజయనగరం ఘోషా ఆస్పత్రికి పంపించారు. సాలూరు ఏరియా ఆస్పత్రిలో కొన్ని పరీక్షల తర్వాత విజయనగరం తీసుకెళ్లారు. ఆమె సెల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఒంటరి మహిళ ఫిర్యాదు మేరకు నిష్పాక్షిక విచారణ జరుగుతుందా? లేదా? అన్నది వేచి చూడాలి.

నేవీ డే సన్నాహక ఉత్సవంలో పవన్కల్యాణ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ప్రతి ఏటా డిసెంబర్ నాలుగున ఇండియన్ నేవీ అట్టహాసంగా నిర్వహించే నేవీ డే ఉత్సవాల సన్నాహక కార్యక్రమం శనివారం సాయంత్రం నేవీ ఆడిటోరియం సాముద్రికలో ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. ఇండియన్ నావెల్ సింఫనీ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో 'స్వర్గం' పేరుతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఆయనకు తూర్పు నావికాదళ కమాండింగ్ అధికారి, వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ఘన స్వాగతం పలికారు. సాముద్రికలోని సాంస్కృతిక కార్యక్రమాలను పవన్ ఉత్సాహంగా వీక్షించారు. కార్యక్రమం అనంతరం లయన్ కింగ్ మ్యూజికల్ బృందానికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పవన్ కల్యాణ్ను తూర్పు నావికాదళాధిపతి సంజయ్ భల్లా సత్కరించారు. ఈ కార్యక్రమానికి పవన్ తన తనయుడు అకీరా నందన్తో కలిసి హాజరయ్యారు.

సంగీత కళాకారులకు బహుమతులు అందజేస్తున్న పవన్

వైద్యవిద్య పిజీ పరీక్షల్లో మంగళగిరి విద్యార్థి ప్రతిభ

- రాష్ట్రంలో టాప్-1గా నిలిచిన జితేంద్ర

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

జితేంద్ర

డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఇటీవల విడుదల చేసిన పోస్టుగ్రాడ్యుయేషన్ ఫలితాల్లో మంగళగిరి సాయినగర్‌కు చెందిన పాపన జితేంద్ర రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. ఆర్థోపెడిక్ విభాగంలో 800 మార్కులకు గానూ 568 మార్కులు సాధించారు. ప్రస్తుతం ఏలూరు జిల్లా ఆశ్రమ వైద్య కళాశాలలోఆయన వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్ చేబ్రోలు శ్రీనివాసరావు, ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్. ఆర్.ఎం. మల్లికార్జునరెడ్డి అభినందించారు. తమ కుమారుడు పోస్టుగ్రాడ్యుయేషన్ ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణంగా ఉందని జితేంత్ర తండ్రి శివరామ్ ప్రసాద్ తెలిపారు.

మాతృత్వ ఆరోగ్య సంరక్షణ విధానానికి అంతర్జాతీయ గుర్తింపు

- కమిషనరు వీరపాండియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాతృత్వ ఆరోగ్య సంరక్షణ విధానం అమల్లో వైద్యారోగ్యశాఖకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు వీరపాండియన్ వెల్లడించారు. గర్భిణులకు సహజ ప్రసవాలు జరిగేలా చేసేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై చేపట్టిన 'మిడ్ వైఫరీ' శిక్షణ కార్యక్రమాన్ని అత్యుత్తమ విధానం కింద 'ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్ వైవ్స్' ఎంపిక చేసిందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 14 నుంచి 18వ తేదీ మధ్య పోర్చుగల్ దేశం లిస్బాన్ నగరంలో జరిగే కార్యశాలలో వివరించాలని వైద్యారోగ్యశాఖను ఆహ్వానించినట్లు వెల్లడించారు. మాతృ ఆరోగ్య సంరక్షణ, ఇతర కేటగిరిల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాల (బెస్ట్ ప్రాక్టీస్) వివరాలు పంపాలని నెదర్లాండ్ కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్వైస్ దరఖాస్తులను ఆహ్వానించిందని తెలిపారు. మిడ్వైఫరీ శిక్షణ కార్యక్రమం, దాని ఫలితాలపై ఇంటర్నేషనల్ సంస్థకు మూడు నెలల కిందట పంపినట్లు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన 6,188 వివరాలు పరిశీలించిన ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్వైస్ సంస్థ తాము చేపట్టిన శిక్షణ కార్యక్రమం, ఫలితాలను పరిగణనలోకి తీసుకుని అత్యుత్తమ విధానంగా ఎంపిక చేసిందని తెలిపారు. యూనిసెఫ్, ఫెర్నాండెజ్ ఫౌండేషన్‌తో కలిసి సహజ ప్రసవాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపిక చేసిన నర్సులకు ప్రత్యేకంగా మిడ్‌వైఫరీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారుల చొరవను వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు.

రాజధాని పేరుతో మోసం : అంబటి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రపంచస్థాయి రాజధాని పేరుతో రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పదేళ్ల క్రితం రైతులు భూములిస్తే ఇప్పటికీ ప్లాట్లు ఇవ్వలేదని తెలిపారు. రైతుల పట్ల చంద్రబాబు తీరు అమానుషమని, నాడు త్యాగధనులంటూ కీర్తించి నేడు అపాయింట్‌మెంటు కూడా ఇవ్వని పరిస్థితి కల్పించారని అన్నారు. రాజధాని పేరుతో ఇప్పటికే 50 వేల ఎకరాలు సేకరించి మరలా 20 వేల ఎకరాలు తీసుకునేందుకు సిద్ధమయ్యారని అన్నారు. కమీషన్లు, కాంట్రాక్టుల కోసమే రాజధాని జపం చేస్తున్నారని విమర్శించారు. గతంలో రాజధాని సెల్ఫ్‌ఫైనాన్స్ ప్రాజెక్టు అంటూ గొప్పలు చెప్పారని, నేడు అప్పుల కోసం ప్రపంచమంతా తిరుగుతున్నారని అన్నారు. తాత్కాలిక భవనాల పేరిట రూ.680 కోట్లు ఖర్చు చేశారని, దేశంలో ఎక్కడా లేని విధంగా అడుగుకు రూ.11 వేలు వెచ్చించారన్నారు. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పర్యటనలో అగంతకుడు వచ్చాడని చెబుతున్నారని, దానిపై విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. ఓ డిఎస్‌పిపై పవన్ విమర్శలు చేస్తే కూటమి ప్రభుత్వం అతనికి అవార్డు ఇచ్చి సత్కరించిందని, అది డిప్యూటీ సిఎం పరిస్థితి అని విమర్శించారు. ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్లను 50 శాతానికి పరిమితం చేయడం అన్యాయమని వైసిపి డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

కల్తీ నెయ్యి కేసులో తాజాగా 12 మందిపై మెమో దాఖలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో:

టిటిడి కల్తీ నెయ్యి కేసులో 15 మందిని, ఆ తర్వాత ఎనిమిది మందిని నిందితులుగా పేర్కొన్న సిట్ తాజాగా మరో 12 మందిని నిందితులుగా చేర్చుతూ నెల్లూరు ఎసిబి కోర్టులో మెమో దాఖలు చేసింది. 2019 - 2024 మధ్య దేవస్థానం కొనుగోలు విభాగంలో పనిచేసిన జిఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై కేసులు నమోదు చేసింది. గతంలో జిఎంలుగా పనిచేసిన వారిని కేసులో చేర్చారు. నిందితులుగా పల్లె ఈశ్వర్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్, ముద్దు వెంకట అనిల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్, పోలేపల్లి వెంకట నటేష్ బాబు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి, పేరూరు జగదీశ్వర్‌రెడ్డి సూపరిండెంట్ ఇంజనీర్, రాళ్లపల్లి శ్రీనివాస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ప్రణయ్ కావేరి మురళీకష్ణ రిటైర్డ్ జనరల్ మేనేజర్, డాక్టర్ కె.హరినాథ్ రెడ్డి గోశాల డైరెక్టర్, మల్ల మహేందర్ టెక్నికల్ ప్లాంట్ ఇన్స్పెక్షన్, డాక్టర్ వెంకట సుబ్రహ్మణ్యం టెక్నికల్ ప్లాంట్ ఇన్స్పెక్షన్, విజయ భాస్కర్ రెడ్డి టెక్నికల్ ప్లాంట్ ఇన్స్పెక్షన్, డాక్టర్ బత్తుల సురేంద్రనాథ్ టెక్నికల్ ప్లాంట్ ఇన్‌స్పెక్షన్, డాక్టర్ జయరాజ్ రావు టెక్నికల్ ప్లాంట్ ఇన్‌స్పెక్షన్ అధికారులు ఉన్నారు.

పండుటాకులకు దక్కని ఓదార్పు

- వృద్ధులకు ఆరోగ్య కార్డుల జారీపై అదే నిర్లక్ష్యం
- 38.39 లక్షల మందిలో 3.89 లక్షల మందికే ఇకెవైసి

ఇకెవైసి కోసం పల్నాడు జిల్లా అచ్చంపేటలో వేచి ఉన్న వృద్ధులు (ఫైల్)

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వృద్ధులకు ఉచిత హెల్త్ కార్డులు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించింది. 70 ఏళ్లు దాటిన వృద్ధులు ఎక్కడయినా ఉచితంగా వైద్యం పొందవచ్చు. వీరి వివరాలు సేకరించి వారికి కార్డులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం ఆదేశించింది. సీనియర్ సిటిజన్స్ పథకాన్ని వందన స్కీమ్‌గా మార్పు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్డుల జారీ గురించి సరిగా పట్టించుకోవడం లేదు. సీనియర్ సిటిజన్లకు, వారి సామాజిక ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ఎక్కడైనా వైద్యం పొందేలా రూ. ఐదు లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజీని ఈ పథకం అందిస్తుంది.

రాష్ట్రంలో 33,19,701 గృహాల్లో 38,39,671 మంది 70 ఏళ్లు దాటిన వృద్ధులు ఉన్నట్టు గుర్తించారు. వీరిలో కేవలం 3,89,627 మందికి మాత్రమే ఇకెవైసి పూర్తి చేసి వివరాలు నమోదు చేసింది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో పశ్చిమగోదావరి జిల్లాలో అత్యధికంగా 39,065 మందికి ఇకెవైసి పూర్తి చేసి 24.25 శాతం ఎన్‌రోల్‌మెంట్ చేసి ప్రథమ స్థానంలో ఉంది. అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేవలం 572 మందికి ఇకెవైసి పూర్తి చేసి చివరి జిల్లాగా మిగిలింది. దాదాపు పది నెలలుగా ఈ ప్రక్రియ కొనసాగుతుండగా ఇప్పటికి రాష్ట్రం మొత్తం మీద సగటున పది శాతం మందికే ఇకెవైసి పూర్తిచేశారు. వీరికి కూడా ఇంకా కార్డులు జారీ కాలేదు. ఐదు శాతం కన్నా తక్కువ ఇకెవైసి చేసిన జిల్లాల్లో పార్వతీపురం మన్యం జిల్లా, విశాఖపట్నం, అన్నమయ్య, శ్రీసత్యసాయి, అనకాపల్లి, ప్రకాశం, అల్లూరి ఉన్నాయి. 20 శాతంపైన పురోగతి ఉన్న జిల్లాగా పశ్చిమగోదావరి ఒక్కటే మొదటి స్థానంలో నిలిచింది. ఏలూరు 18.03, తూర్పుగోదావరి 17.33, కృష్ణా 17.24, శ్రీకాకుళం 16.52, నంద్యాల 14.19, బాపట్ల 13.80, కాకినాడ 13.69, అనంతపురం 12.50, పల్నాడు 9.63, గుంటూరు 9.28, వైఎస్ఆర్ కడప 8.93, నెల్లూరు 8.37, విజయనగరం 8.07, తిరుపతి 7.97, కర్నూలు 7.44, చిత్తూరు 6.75 పార్వతీపురం మన్యం 4.69 శాతం మందికి మాత్రమే ఇకెవైసి పూర్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చి చేతులు దులుపుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించిన కార్డుల జారీ గురించి పట్టించుకోలేదు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అందరికీ యూనివర్శల్ హెల్త్ కార్డులు జారీ చేస్తుందని, అందువల్ల ఈ పథకాల గురించి పట్టించుకోవడం లేదని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారానే ఈ కార్డులు ఆరోగ్య కార్యకర్తలు పంపిణీ చేస్తారని తొలుత ప్రకటించినా తరువాత ఉన్నతాధికారులు వీటిపై శ్రద్ధ చూపడం లేదని తెలుస్తోంది.

ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తాం : మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - చెరుకుపల్లి (బాపట్ల)

ప్రతి ధాన్యం బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలోని చెరుకుపల్లి, నడింపల్లి, గూడవల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. చెరుకుపల్లిలో యంత్రాలతో నూర్చిడి చేసిన ధాన్యాన్ని పరిశీలించారు. నూర్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు మంత్రికి విన్నవించారు. ప్రభుత్వం నిర్దేశించిన 17 శాతం వరకు మాత్రమే తేమ శాతం అనుమతి ఉందని, స్థానిక మిల్లర్లతో మాట్లాడి రైతులు ధాన్యాన్ని అమ్మేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నడింపల్లి, గూడవల్లి రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించి నూక, గింజ శాతం పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం అందజేసిన టార్పాలిన్ పట్టాలు పంపిణీ చేశారు. సంక్రాంతి, లేదా మార్చి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకూ11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ . వినోద్ కుమార్, జెసి భావన, డిఎస్‌ఓ భాష తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కుమారుడిని విచారించాలి

- ఐద్వా డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పార్వతీపురం మన్యంలో ఒంటరి మహిళపై గిరిజనశాఖ మంత్రి అనధికారిక పిఎ అనుచితంగా వ్యవహరించడం, దాడి చేయడం, లైంగికంగా వేధించడంపై ఆమె ఫిర్యాదు చేశారని, దీనిలో మంత్రి కుమారుడు పృథ్వీని కూడా విచారించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీదేవి, వి సావిత్రి, అఖిల భారత నాయకులు డి రమాదేవి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి పిఎపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌పి ప్రకటించారని, అంతేగాక పృథ్వీని విచారించాలని, పిఎ సతీష్‌ను తక్షణం కస్టడీలోకి తీసుకోవాలని వారు కోరారు. అధికార పార్టీకి సంబంధించిన మంత్రి, పార్టీ నాయకులు పలుకుబడి కలిగిన నిందితులు ఈ కేసును ప్రభావితం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. బాధిత మహిళతో చేసిన వాట్సాప్ చాటింగ్‌లో ఆమెను లొంగదీసుకోవడానికి ప్రయత్నించినట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా ఒత్తిడి చేసి బెదిరించి కేసును రాజీపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల బాధిత మహిళపై అనుచిత ఒత్తిడి రాకుండా రక్షణ కల్పించాలని, ప్రధాన నిందితుడిగా ఉన్న పిఎ సతీష్‌ను తక్షణం కస్టడీలోకి తీసుకోవాలని మంత్రి కుమారుడిని, అతనికి సహకరించిన వారందరినీ విచారించాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పెంచలయ్యను చంపిన గంజాయి ముఠాను అరెస్టు చేయాలి

నెల్లూరు ప్రజానాట్యమండలి నాయకులు కె పెంచలయ్యను గంజాయి ముఠా నడిరోడ్డుపై హత్య చేయడాన్ని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీదేవి, వి సావిత్రి ఖండించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి వ్యాపారం సాగుతోందని తెలిపారు. దాన్ని వ్యతిరేకించినందుకు నడిరోడ్డుపై హత్య చేసే స్థాయికి ఎదిగారని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయిని అరికడతామని పదేపదే ప్రకటనలు చేసిన కూటమి ప్రభుత్వం ఆచరణలో చేసిందేమీ లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలోనూ గంజాయి విచ్చలవిడిగా సాగిందని తెలిపారు. దీనివల్ల యువత పెడదోవ పడుతుందని, పెంచలయ్యను హత్యచేసిన ముఠాను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెట్రేగిపోతున్న మాదక ద్రవ్యాల ముఠాలను, వాటి అమ్మకం స్థావరాలను ధ్వంసం చేయాలని హోంమంత్రి అనితను కోరారు. పెంచలయ్య కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

- సిఆర్‌డిఎ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమీక్షలో మంత్రి పెమ్మసాని

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పక్కన మంత్రి నారాయణ,ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

రాజధాని రైతుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన త్రిసభ్య కమిటీ అమరావతిలోని రాయపూడి సిఆర్‌డిఎ కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ 1,280 మంది రైతుల రిటర్నబుల్ ప్లాట్లలో వీధిపోట్లు, శూల, రోడ్డు పోట్లు సమస్యలు ఉన్నాయని, వీరిలో 998 మంది ఎలాంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్‌లు చేసుకున్నారని చెప్పారు. కేవలం 156 మంది రైతులకు సంబంధించిన సమస్యలున్నాయని, లాటరీ పద్ధతిలో వారికి వేరే చోట ప్లాట్లు కేటాయిస్తామని, రిజిస్ట్రేషన్ ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పది సెంట్లకు మించి గ్రామకంఠాలను కేటాయిస్తే వాటిని ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందని చెప్పారు. లంక భూముల రిజిస్ట్రేషన్‌కు చర్యలు తీసుకున్నామని, అసైన్డ్ భూముల అంశాన్ని ప్రత్యేకంగా కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ల్యాండ్ పూలింగ్‌లో 2,492 ఎకరాల భూములను రైతులు ఇవ్వలేదని, వీటిలో 45 కోర్టు కేసులు ఉండగా, 17 కేసులు విత్ డ్రా అయ్యాయని, 28 కేసులు మాత్రమే ఉన్నాయని పెమ్మసాని చెప్పారు. డిసెంబర్ పది నాటికి భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చి నిబంధనల ప్రకారం భూములు తీసుకుంటామన్నారు. ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ల్యాండ్ పూలింగ్‌లో ఇవ్వని రైతుల భూముల్లో రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించడం జరిగిందని, ఆ భూములను భూ సేకరణ ద్వారా తీసుకోవడానికి సమయం పడుతుందని చెప్పారు. కొద్ది విస్తీర్ణం కలిగిన 3 - 4 సెంట్లు ప్లాట్లకు ప్రత్యామ్నాయంగా వేరే చోట ప్లాట్లు ఇస్తామని, పెద్ద రైతులైతే సమస్య పరిష్కారానికి మూడు, నాలుగు నెలలు పడుతుందన్నారు. తొందరగా కావాలంటే పెద్ద ప్లాట్లను ముక్కలుగా విభజించి పక్క గ్రామాల్లోగానీ, మరో గ్రామంలోగానీ ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయిస్తామన్నారు. 400, 220కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు గురించి చెబుతూ, 400 కెవి విద్యుత్ లైన్‌లు రైతుల పొలాల్లో వస్తున్నాయని, ఈ అంశం కోర్టులో ఉందని చెప్పారు. హెల్త్, పెన్షన్ కార్డుల్లో మార్పులు, మంజూరు తదితర సమస్యలను ఇంటింటికీ తిరిగి నెలరోజుల్లో పరిష్కరించాలని సిఆర్‌డిఎ అధికారులకు చెప్పినట్లు తెలిపారు.

అనంతపురంలో ఆలిండియా ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కలెక్టర్ ఆనంద్

అనంతపురంలో ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభమైంది. డాక్టర్ తాలిమెరాన్ ఎఒ జూనియర్ బాలికల జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2025-26 టోర్నీ నగరంలోని ఆర్‌డిటి స్టేడియంలో మొదలైంది. ఈ టోర్నీలో ఆంధ్రప్రదేశ్, మణిపూర్, తమిళనాడు, కర్ణాటక, జార్ఖండ్, బీహార్, కేరళ, ఒడిశా, గోవా, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, మిజోరాం, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలు తలపడనున్నాయి. డిసెంబర్ ఏడు వరకు ఈ పోటీలు జరగనున్నాయి. మొదటి మ్యాచ్ కేరళ - గోవా జట్ల మధ్య జరిగింది. ఈ టోర్నీని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి శ్రీధర్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేనియల్ ప్రదీప్, ఆర్‌డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

కెజిహెచ్ కార్డియాలజీ బ్లాక్‌లో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న వైద్యులు, సిబ్బంది

విశాఖ కెజిహెచ్‌లో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. కార్డియాలజీ బ్లాక్‌లో ఉన్న ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్టు ఆఫీసు రూమ్ నుంచి అకస్మాత్తుగా పొగలు రావడంతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. అప్పటికే పొగలు దట్టంగా అలుముకోవడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఆ బ్లాకులో ఉన్న 43 మంది పేషెంట్లను గైనిక్ బ్లాక్, ఫ్యామిలీ ప్లానింగ్ వార్డు, సీమాంక్ వార్డులకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో ఎసి, కంప్యూటర్లు, టేబుళ్లు దగ్ధమయ్యాయి. ఈ సంఘటనపై కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మాట్లాడుతూ.. కెజిహెచ్, ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. ప్రమాద స్థలాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ పరిశీలించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు.

కువైట్‌లో కడప వాసి మృతి

ప్రజాశక్తి-కడప : కువైట్‌లో వైఎస్ఆర్ కడప జిల్లా వాసి మృతి చెందారు. ఉపాధి నిమిత్తం పోరుమామిళ్ల మండలం పెద్ద ఎర్రసాల గ్రామానికి చెందిన సూరే సుబ్బయ్య (40) కువైట్‌కు వెళ్లారు. శుక్రవారం రాత్రి గుండెపోటుతో అతను మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 2017లో ఎంబిఎ పూర్తి చేసి ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్లాడని, ఓ ప్రైవేట్ కంపెనీలో మార్కెటింగ్ విధులు నిర్వహిస్తున్నాడని కుటుంటసభ్యులు తెలిపారు. మృతుడి భార్య కోమల, తమ్ముడు ప్రసాద్ కూడా కువైట్‌లోనే ఉన్నారు.మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

సహచర అధికారిపై దౌర్జన్యం

- హైకోర్టు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి

తన సహచర అధికారి పట్ల మరో అధికారి దౌర్జన్యంగా వ్యవహరించిన ఘటనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలకు భిన్నంగా జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా మజ్జి కృష్ణారావు బాధ్యతలు స్వీకరించే ప్రయత్నం చేయడాన్ని ఆక్షేపించింది. అదే స్థానంలో ఉన్న మరో ఆఫీసర్ కెవిఎస్ ప్రసాదరావు పట్ల దౌర్జన్యంగా, దురుసుగా ప్రవర్తించడాన్ని తప్పుపట్టింది. తిరిగి ఉత్తర్వులు జారీ చేసే వరకు ప్రసాదరావును అదే స్థానంలో కొనసాగించాలని హోంశాఖ ముఖ్యకార్యదర్శి, సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్లను ఆదేశించింది. కృష్ణారావు తీరు ఎపి స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌కు వ్యతిరేకమంది. విజయనగరం జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్‌పి, వన్‌టౌన్ పిఎస్ సిఐలను సుమోటో ప్రతివాదులుగా చేర్చింది. వీరితోపాటు ప్రభుత్వం, మజ్జి కృష్ణారావు తమ వాదనలతో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. విచారణను డిసెంబరు 2కు వాయిదా వేస్తూ జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ ఎ హరిహరనాథ శర్మతో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది.

విజయనగరం జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మజ్జి కృష్ణారావు కాకినాడకు బదిలీ అయ్యారు. విజయనగరం జిల్లాకు కెవిఎస్ ప్రసాదరావు నియమితులయ్యారు. కృష్ణారావు కాకినాడలో జాయిన్ కాలేదు. తర్వాత విజయనగరంలోనే కొనసాగించాలంటూ హోంశాఖ ముఖ్యకార్యదర్శి ప్రొసీడింగ్స్ జారీ చేశారు. దీనిని సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ అమలు చేయలేదని కృష్ణారావు హైకోర్టుకు వచ్చారు. హోంశాఖ ప్రొసీడింగ్స్ అమలు చేయాలని సింగిల్ జడ్జి గతంలో ఆదేశించారు. ఈ ఉత్తర్వులను ప్రసాదరావు డివిజన్ బెంచ్ వద్ద అప్పీల్ చేశారు. తనను ప్రతివాదిగా కూడా చేయకుండా కృష్ణారావు పిటిషన్ వేస్తే సింగిల్ జడ్జి ఆర్డర్ ఇవ్వడం చెల్లదన్నారు. దీనిపై డివిజన్ బెంచ్ ఈ నెల 27న స్టేటస్‌కో ఆర్డర్ ఇచ్చింది. ఈ సమయంలోనే కృష్ణారావు 20 మందితో దౌర్జన్యంగా వచ్చి ప్రసాదరావు చాంబర్‌లో చొరబడ్డారని న్యాయవాది చెప్పారు. ప్రసాదరావును సీటులోంచి లేపి బయటకు తోసేశారని చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది వాదిస్తూ, ఈ నెల 27న మధ్యాహ్నమే బాధ్యతలు స్వీకరించారని చెప్పారు. దీనిపై ప్రసాదరావు న్యాయవాది స్పందిస్తూ, డైరెక్టర్ సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ అందలేదన్నారు.

జెఎన్‌టియుజివిలో గురజాడ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తెలకపల్లి రవి, తదితరులు

గురజాడ స్వగృహాన్ని జాతీయ స్మారక చిహ్నంగా మార్చాలి

- జయంతి, వర్ధంతులను ప్రభుత్వమే నిర్వహించాలి
- ప్రముఖ సాహితీవేత్త తెలకపల్లి రవి

ప్రజాశక్తి- విజయనగరంకోట

మహాకవి గురజాడ వెంకట అప్పారావు తెలుగు జాతి వైతాళికుడని ప్రముఖకవి, సాహితీవేత్త, సాహితీ స్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి అన్నారు. ఆయన స్వగృహాన్ని జాతీయ స్మారక చిహ్నంగా చేయాలన్నారు. శనివారం సాయంత్రం విజయనగరంలోని గురజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురజాడ అప్పారావు యావత్ ప్రపంచానికి దేశభక్తి గేయాన్ని అందించారన్నారు. జాతీయ పునర్వ్యవస్థీకరణకు, మానవత్వానికి పట్టం కట్టాలని కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. గురజాడ జయంతి, వర్ధంతులను ప్రభుత్వమే నిర్వహించి ఆయన రచనలను యువతకు అందించాలని కోరారు. గురజాడ ఒక కవి, నాటక కర్తయే కాదు మహా దార్శినిక కర్త అని కొనియాడారు. గురజాడ పేరున సాంస్కృతిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, గురజాడ వారసులకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన స్వగృహాన్ని స్మారక చిహ్నంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంతోమందికి ఎన్నో భూములు దారాదత్తం చేస్తున్నారని, అటువంటిది ఓ మహనీయుడి వారసుల నుంచి తీసుకున్న దానికి బదులుగా స్థలం ఇవ్వడానికి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని కలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి చీకటి దివాకర్, జెవివి రాష్ట్ర నాయకులు వి.రాజగోపాల్, జిల్లా అధ్యక్షులు ఎంవిఎన్ వెంకట్రావు, ప్రముఖ కవి జక్కు రామకృష్ణ, గురజాడ వారసులు వెంకటప్రసాద్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు జెఎన్‌టియుజివి, నెల్లిమర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో జరిగిన గురజాడ వర్ధంతి కార్యక్రమాలకు తెలకపల్లి రవి హాజరై ప్రసంగించారు.

అరటి రైతులతో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

అరటి రైతులను ఆదుకోవాలి

- ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

నష్టపోయిన అరటి రైతులను ఆదుకోవాలని ప్రభుతాన్ని ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి, గూడుగుండ్లవారిపల్లెలో అరటి తోటలో మాగిపోయిన పంటను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లడుతూ... తుపాన్ కారణంగా నష్టపోయిన అరటి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పంట సాగు చేయాలంటే ఎకరానికి దాదాపు రూ. 1,20,000, నుండి రూ. 1,50,000 వరకు ఖర్చు పెట్టాల్సి వస్తుందని చెప్పారు. టన్ను రూ.22 వేల నుంచి రూ.రెండు వేలకు పడిపోయిందని, కొనుగోలుదారులు రాకపోవడంతో గెలలను తోటల్లోనే వదిలేయడంతో అరటి పండ్లు మాగిపోయాయని వాపోయారు. దీంతో రైతులకు లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. తక్షణమే జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరటి రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరోసా ఇచ్చే విధంగా కృషి చేయాలని, అరటి ఎగుమతులు కోసం ఇతర దేశాలతో కేంద్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోవాలని కోరారు. కనీస మద్దతు ధర టన్ను రూ.15000 ప్రకటించి రైతులను ఆదుకునే దిశగా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి, నాగిరెడ్డి పల్లె అరటి రైతులు సదానందరెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

'పరకామణి' కేసులో భూమన పాత్ర ఉంది

- నిబంధనలు మీరి దేవుడి సొమ్ము దోచేశారు
- మీడియాతో టిడిపి అధికార ప్రతినిధి పట్టాభిరామ్

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం) :

మాట్లాడుతున్న పట్టాభిరామ్

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి యాత్రికులు సమర్పించిన కానుకలు లెక్కించే పరకామణి చోరీ కేసుకు టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, ధర్మారెడ్డికి సంబంధం ఉందని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. చోరీకి పాల్పడిన రవికుమార్ ఆస్తులను బోర్డు తీర్మానం లేకుండా ఎస్టేట్ కమిటీ సిఫార్సు లేకుండానే రాయించుకున్నారని, ఇందుకు సంబంధించిన ఆధారాలను మీడియాకు చూపించారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మన్నూరు సుగుణమ్మతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ 2023 ఏప్రిల్ 29న పరకామణిలో రవికుమార్ డాలర్లు దొంగిలించడం గమనించిన ఎవిఎస్‌ఓ సతీష్ కుమార్ తిరుమల వన్‌టౌన్ సిఐ జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సతీష్ కుమార్ టిటిడి ఇఒకు, బోర్డు చైర్మన్‌కు ఎటువంటి రిపోర్టు ఇవ్వకుండా పోలీసులకు మాత్రమే ఫిర్యాదు చేశారన్నారు. రవికుమార్‌పై ఫిర్యాదు చేస్తే అతనిపై ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. 2023 జూన్ 19న బోర్డు సమావేశంలో రవికుమార్ ఆస్తుల జప్తు అంశాన్ని టేబుల్ అజెండాగా తీసుకువచ్చారని, మే 12న రవికుమార్‌కు సంబంధించిన రూ.14.43 కోట్లు విలువైన స్థిర ఆస్తులను గిఫ్ట్ డీడ్‌గా తీసుకున్నారని అన్నారు. టిటిడికి ఎవరైనా ఆస్తిని ఇవ్వాలంటే ఎస్టేట్ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని, అనంతరం బోర్డు సమావేశంలో చర్చించి సభ్యుల ఆమోదంతో రాయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కానీ, రవికుమార్ ఆస్తులు రాయించుకున్నప్పుడు ఇవేవీ నిబంధనల ప్రకారం జరగలేదని, రవికుమార్ దోచుకున్న సొమ్మును భూమన కరుణాకర్‌రెడ్డి, వైవి.సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి వాటాలుగా పంచుకున్నారని ఆరోపించారు. పరకామణి కేసును సిఐడి అధికారులు నిష్పక్షపాతంగా విచారిస్తున్నారని, వారు రిపోర్టు సమర్పణ అనంతరం బాధ్యులందరినీ కటకటాల వెనక్కు పంపుతామని అన్నారు.

pnb
పంజాబ్ నేషనల్ బ్యాంక్
డేటా ప్రైవసీ & మేనేజ్‌మెంట్ డివిజన్
హెడ్ ఆఫీస్ : ప్లాట్ నెం. 5, సెక్టార్-32, గుర్‌గ్రామ్, హర్యాన - 122001

ప్రకటన

పంజాబ్ నేషన్ బ్యాంక్ యొక్క గౌరవనీయ కస్టమర్లకి తెలియజేయునది ఏమనగా!!!

ప్రియమైన కస్టమర్లారా,

RBI నిబంధనల ప్రకారము కస్టమర్లందరికీ సమయానుసారంగా KYC అప్‌డేషన్ తప్పనిసరి. మీ ఖాతాకు KYC అప్‌డేషన్ గడువు 30-09-2025 నాటికి ముగిసిపోయిఉంటే మీరు PNB ONE / ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ / రిజిస్టర్డ్ ఇ-మెయిల్ / పోస్ట్ ద్వారా లేదా స్వయంగా ఏదైనా శాఖ ద్వారా మీ KYC ని త్వరితగతిన అప్‌డేట్ చేసుకోగలరు. లేనియెడల లావాదేవీలు అనుమతించబడవు. దయచేసి గమనించగలరు.

అధీకృత సంతకం

సంపాదకీయం

డిజిటల్ విద్య

పెరుగుతున్న డిజిటల్ యుగంలో, మారుతున్న ఆధునిక జీవితంలో కంప్యూటర్ అక్షరాస్యత పోషించే పాత్ర కీలకమైనది. 'జ్ఞానం ఒక శక్తి' అంటారు ఫ్రాన్సిస్ బేకన్. ఈ శక్తి ప్రస్తుతం డిజిటల్ రూపంలో మన ముందుకొచ్చింది. ఇకపై కంప్యూటర్ పరిజ్ఞానం పొందడం ఒక ప్రాథమిక అవసరం. 'చావు లేని చదువు చదువవలయు/ చదువులేక కోటిజనులు సచ్చిరిగదా!' అంటాడు వేమన. ప్రాథమిక విద్యలో సాంకేతికతను ఏకీకృతం చేయడం సర్వవ్యాప్తమైంది. ఏఐ సాంకేతికత కంప్యూటర్ అక్షరాస్యత ప్రాధాన్యతను మరింత ముందుకు తీసుకొచ్చింది. 'డిజిటల్ టెక్నాలజీ.. సమాజంలో సమాన అవకాశాలను సృష్టించే మార్గం. దాన్ని అందరికీ చేరవేయగలిగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యపడుతుంది' అంటారు అబ్దుల్ కలాం. ఈ డిజిటల్ యుగంలో చదవడం, రాయడం మాత్రమే సాక్షరత కాదు. కంప్యూటర్, ఇంటర్నెట్, ఆన్‌లైన్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవడమే నిజమైన డిజిటల్ అక్షరాస్యత. ఇది ఉద్యోగాలు, ఆర్థిక లావాదేవీలు, సామాజిక సమానతకు తోడ్పడుతుంది.

ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యతా దినోత్సవాన్ని ప్రతి ఏడాది డిసెంబర్ 2న జరుపుకుంటారు. కంప్యూటర్ విద్యను ప్రోత్సహించడం, వేగంగా మారుతున్న డిజిటల్ ప్రపంచంలో కంప్యూటర్ నైపుణ్యాల ప్రాముఖ్యతను తెలియజేయడం దీని ముఖ్యోద్దేశం. డిజిటల్ నైపుణ్యాలు వున్నవారికీ, లేనివారికీ మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. కంప్యూటర్ అక్షరాస్యత అనేది కేవలం కంప్యూటర్‌ని ఎలా ఆపరేట్ చేయాలనే విషయాన్ని తెలుసుకోవడం మాత్రమే కాదు, సమాచారాన్ని పొందడం, ఇతరులతో అనుసంధానం కావడంతో పాటు స్వయం సాధికారత సాధనకు ఉపయోగపడుతుంది. ప్రపంచీకరణ తర్వాత ఉద్యోగ మార్కెట్ విస్తృతంగా అభివృద్ధి చెందడంతో ప్రతి రంగంలోనూ సాంకేతిక నైపుణ్యం తప్పనిసరైంది. ప్రాథమిక గృహ, ఉద్యోగ అవసరాల నుంచి సంక్లిష్టమైన ప్రోగ్రామింగ్ భాషల వరకూ వివిధ అంశాలపై పట్టున్నవారినే ఆయా సంస్థలు కోరుకుంటున్నాయి. 'ఏఐ, ఆటోమేషన్, డేటా సైన్స్ వంటి పరిశ్రమలను పునర్నిర్వచించినప్పుడు... కంప్యూటర్ అక్షరాస్యతలో దృఢమైన పునాది ఇకపై ఐచ్ఛికం కాదు... అత్యంత అవసరం' అంటున్నారు కంప్యూటర్ నిపుణులు. ప్రపంచంలోనే అతి పెద్ద యువజన జనాభా కలిగిన దేశం, భారత్. కానీ, 2020-21 లెక్కల ప్రకారం... 15 ఏళ్ల పైబడినవారిలో కేవలం 24.7 శాతం మాత్రమే కంప్యూటర్ అక్షరాస్యులు. గ్రామీణ ప్రాంతంలో 18.1 శాతం కాగా, పట్టణాల్లో 39.6 శాతం. ఈ గణాంకాలు మనకో హెచ్చరిక. అక్షరాస్యతలో దేశంలోనే అగ్రస్థానంలో వున్న కేరళ, ఈ ఏడాది ఆగస్టు నాటికి 'డిజి కేరళం' కార్యక్రమం ద్వారా 100 శాతం డిజిటల్ అక్షరాస్యతను సాధించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. కాగా, ఏపీలో కంప్యూటర్ అక్షరాస్యత 25 శాతం మాత్రమే వుండటం గమనార్హం. ఈ విషయం దేశం మొత్తానికి డిజిటల్ అక్షరాస్యతను అందించాల్సిన అవసరాన్ని తెలియజేస్తోంది.

'భారతదేశం గ్రామాల్లోనే నివసిస్తుంది' అని గాంధీజీ అన్నట్టుగా.. గ్రామ స్థాయి నుంచి డిజిటల్ అక్షరాస్యత పెంచకపోతే అభివృద్ధి సగంలోనే ఆగిపోతుంది. సాంకేతిక విజ్ఞానంలో ప్రపంచంతో పోటీ పడాలంటే, కంప్యూటర్ అక్షరాస్యతను విద్యలో, సామాజిక జీవనంలో భాగం చేసుకోవాలి. గ్రామస్థాయి నుంచి డిజిటల్ విద్యకు ప్రాముఖ్యతనివ్వడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలి. లింగవివక్ష లేకుండా అందరికీ సాధారణ అక్షరాస్యతతో పాటు, కంప్యూటర్ అక్షరాస్యత అందించడంపై దృష్టి సారించాలి. తద్వారా సాంకేతిక పురోగతి నుంచి ప్రతి ఒక్కరూ లబ్ధి పొందేందుకు మార్గం సుగమం అవుతుంది. భారత ప్రభుత్వం రూపొందించిన 'డిజిటల్ ఇండియా' కార్యక్రమం... ప్రకటనలకే పరిమితం కాకుండా, డిజిటల్ సాధికారతను మరింత ముందుకు తీసుకెళ్లాలి. జ్ఞానం లేకుండా స్వేచ్ఛ లేదు, స్వేచ్ఛ లేకుండా అభివృద్ధి లేదు. ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం కంప్యూటర్ అక్షరాస్యులుగా మారినప్పుడే 'డిజిటల్ ఇండియా' కల సాకారమౌతుంది. 'ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య' అంటారు నెల్సన్ మండేలా. ఈ విద్య ఇప్పుడు డిజిటల్ రూపంలో మనకు ఎంతో అవసరం.

మంచి మాట

పిల్లల ఇష్టంతోనూ, వారి మేధస్సుతోనూ, వారిలో పెరుగుతున్న చైతన్యంతోనూ సంబంధం లేకుండా వారిపై ఒక ముందస్తు లక్ష్యాన్ని రుద్దే విధంగా పాఠశాలలు వుండకూడదు. పాఠశాలల్లో వారికి స్వేచ్ఛ వుండాలి. స్వేచ్ఛగా సృజన చేసే అవకాశం వుండాలి. అంతేగాని అవి బానిసత్వంతో కూడిన, యాంత్రికమైన ఖచ్చిత లక్ష్యాలు సాధించే విధంగా వుండకూడదు.

- ఆంటోనియో గ్రాంసీ,
ఇటాలియన్ మార్క్సిస్టు తత్వవేత్త.

Antonio Gramsci

మానవీయ పునర్వికాసమే దేశభక్తి

సందర్భం

తెలకపల్లి రవి

దేశమంటే మట్టి కాదనీ దేశమంటే మనుషులేనని గొప్ప సత్యాన్ని తెలుగువారికి తెలియజెప్పిన మహా వైతాళికుడు గురజాడ అప్పారావు 110వ వర్ధంతి ఆయన మహత్తర జీవితాన్ని, ఆశయాలనూ మరోసారి మన ముందు నిలుపుతున్నది. బ్రిటిష్ పాలనలో మెకాలే మనపై రుద్దిన వలసవాద వారసత్వం నుంచి బయటికి రావాలని ఈ మధ్య ప్రధాని మోడీ పార్లమెంటులో పిలుపునిచ్చారు. దానికి రెండు రోజుల ముందు అదే మోడీ గారే అయోధ్యలో రామమందిరంపై కాషాయధ్వజం ఎగరేస్తూ రామధర్మం పున:ప్రతిష్ఠించాలనీ ప్రవచించారు-మెకాలేకు విరుగుడు భారతీయులు సర్వతోముఖాభివృద్ధికి సాగిపోవడం తప్ప మనుధర్మం పునరుద్ధరణ కాదు. చెట్టపట్టాల్ పట్టుకుని దేశస్తులందరు నడవాలనీ, అన్నదమ్ముల్లా మతములన్నియు మెలగాలని గురజాడ వారసత్వం మనకు చెబుతుంది.

1862లో పుట్టి 1915లో మరణించిన గురజాడ అప్పారావు షష్టిపూర్తి అయినా చేసుకోలేదుగాని జాతికి అందించిన స్ఫూర్తి మాత్రం చిరస్మరణీయమైనది. మలిన వృత్తులు మాలవారని/ కులము నేర్చిన బలియురొకర దే/ శమున/ కొందరు/ వెలికి తోసిరి/ /కులము లేదట ఒక్క వేటున / పసరములు హింసించు వారికి/ కులము కలదట నరుల వ్రేచెడి/ క్రూర కర్ములకున్/ మలిన దేహులు మాలలనుచును/ మలిన చిత్తుల కధిక కులముల/ నెలవొసంగిన వర్ణ ధర్మమ/ ధర్మంబె!/ మంచి చెడ్డలు మనుజులందున/ యెంచి చూడగ రెండె కులములు/ మంచి యన్నది మాలయైతే/ మాల నే నగుదున్ అని ప్రకటించాడు. దళితులపై అత్యాచారాలు నిరంతర సమస్యగా వున్న దేశంలో-నూట పదిహేనేళ్ల కిందట ఇలాంటి మాటలనడానికి ఎంత సాహసం కావాలి? అందుకే ఆయన ఎప్పుడూ గుర్తుకు వస్తారు. పదేళ్ల కిందట నరేంద్ర మోడీ అమరావతి శంకుస్థాపన కార్యక్రమంలో మట్టి తీసుకువచ్చిన సందర్భంలో 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ పంక్తులు అందరూ తలుచుకున్నారంటే ఆయన ముద్ర ఎంత సజీవంగా వుందో తెలుస్తుంది. విశ్వగురువు వంటి పెద్ద పెద్ద కితాబులు విన్నప్పుడల్లా వట్టిమాటలు కట్టిపెట్టోయ్ గట్టి మేల్ తలపెట్టవోయ్ అనే చురక తగులుతుంది. అభినవ అగ్నిహోత్రావధాన్లను, గ్లోబల్ గిరీశాలను కట్టడి చేయాలంటే మందగించక ముందుకడుగు వేయాల్సిందే తప్ప వినాయకుడిలో ప్లాస్టిక్ సర్జరీని చూసే వెనక చూపు పనికి రాదంటుంది. వలస భావజాలం నుంచి బయటికి రావడమంటే నూతన చైతన్యంతో ముందుకు పోవడం తప్ప వలస పాలన కన్నా ముందున్న సనాతనత్వం కేసి పరుగులు పెట్టడం కాదనీ...'వెనక చూపిన కార్యం లేదని, మందగించక ముందుకడుగేయాలని' పిలుస్తున్నది. మతాల వారీ మంటలు పెట్టే కుటిల శక్తుల కుట్రలు వమ్ము చేస్తూ చెట్టపట్టాల్ పట్టుకుని దేశస్తులందరు నడువ వలెనోయ్ అంటుంది. మంచి గతమున కొంచెమేనోయ్ అన్న మాట గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్ అన్న మహాభారత భావనకు పూర్తి విరుద్ధమైన యుగ సందేశం. గురజాడ భావాలకు, సంస్కరణలకూ ఇప్పుడు గతం కన్నా ప్రాధాన్యత పెరిగిందంటే అందుకు దేశంలో వచ్చిన రాజకీయ సామాజిక దుష్పరిణామాలు ప్రధాన కారణం. ప్రపంచీకరణలో భాగంగా మత మార్కెట్ తత్వాలు విజృంభించిన నేపథ్యం ఇందుకు ప్రధాన భూమిక. ఎప్పుడో తిరస్కరించిన చాందసాలు, మూఢ విశ్వాసాలు కొత్తగా ఊపిరి పోసుకుంటున్నాయి. 'అన్నీ వేదాల్లో వున్నాయష' అనే అగ్నిహోత్రావధాన్లు కంప్యూటర్ల లోంచే పుట్టుకొస్తున్నారు.

సెప్టెంబరు 21,1862 - నవంబరు 30,1915

> **గురజాడ భావాలకు, సంస్కరణలకూ ఇప్పుడు గతం కన్నా ప్రాధాన్యత పెరిగిందంటే అందుకు దేశంలో వచ్చిన రాజకీయ సామాజిక దుష్పరిణామాలు ప్రధాన కారణం. ప్రపంచీకరణలో భాగంగా మత మార్కెట్ తత్వాలు విజృంభించిన నేపథ్యం ఇందుకు ప్రధాన భూమిక. ఎప్పుడో తిరస్కరించిన చాందసాలు, మూఢ విశ్వాసాలు కొత్తగా ఊపిరి పోసుకుంటున్నాయి. 'అన్నీ వేదాల్లో వున్నాయష' అనే అగ్నిహోత్రావధాన్లు కంప్యూటర్ల లోంచే పుట్టుకొస్తున్నారు.**

పునరుద్ధరణా, పునర్వికాసమా?

జాతీయోద్యమంలోనూ ఒక భాగం పునరుద్ధరణ వాదం వైపు చూస్తున్న తరుణంలో దాన్నుంచి విడగొట్టుకున్న ఆధునికత ఇది. గురజాడ ఎలాంటి శషభిషలు లేకుండా చాందసాన్ని తిరస్కరించాడు. వ్యావహారిక భాషా వాదంలో ఆయన సూటిగానే బ్రాహ్మణీయ భావజాలాన్ని ఛేదించవలసిన అవసరం చెప్పాడు. ఆ వాదానికి అంతటి వ్యతిరేకత తెలిపిన వారంతా మౌలికంగా సనాతన భావజాలం నుంచి బయటపడని వారే. ఎందుకంటే మొదట్లో వ్యవహార భాషను ఆమోదించని కందుకూరి వీరేశలింగం, తాపీ ధర్మారావు వంటి వారు ఉత్తరోత్తరా వ్యావహారిక భాషా వాదులైనారు. కాని కొందరు ఇప్పటికీ దాన్ని వదిలిపెట్టలేక పోతున్నారు. ప్రజా కవుల ప్రజా కళల మాట అటుంచి సినిమాల్లో కూడా ఆత్రేయ తదితరుల సులభశైలిని వదిలిపెట్టి సంస్కృత పద గుంఫనం పున: ప్రవేశపెట్టడం, ఉద్యోగం తీసుకురావాలంటే సంస్కృత శ్లోకాలను ఆలపించడం చూస్తున్నదే. గురజాడ పేరిట పురస్కారాలను పురాణ ప్రవచనకర్తలకు ఇవ్వడం కూడా మనం చూశాం. చాందసత్వంపై పిడుగులు కురిపించిన 'కన్యాశుల్కం' నాటకాన్ని కేవలం హాస్యప్రధానంగా మార్చి, ఆయన అపహాస్యం కోసం సృష్టించిన గిరీశాన్నే నాయకుడిని కేసిన కుతంత్రం కూడా విస్మరించకూడదు. సనాతన ఆచారాల ప్రకారం గురు శిష్య పరంపరలు ఎలా వుండాలో..ఎవరు స్నానం ఎన్నిసార్లు చేయాలో, స్త్రీలు ఎలా అస్వతంత్రులుగా భయభక్తులతో మెలగాలో రోజూ ఏకరువు పెట్టే పెద్దమనుషులను విద్యార్థులకు సలహాదారులుగా నియమించడం కూడా చూస్తున్నాం. ఇలాంటి తరుణంలో తన కాలాన్ని మించిన దార్శనికతను ప్రదర్శించిన గురజాడ నిజమైన విజనరీ అని గుర్తించాల్సి వుంటుంది. నరుల చెమటను తడిసి మూలం ధనం పంటలు పండవలెనోయ్ అంటూ కార్మిక కర్షకుల శ్రమను చూశాడు గురజాడ. అటు కార్మికుల పనిగంటలు పెంచుతూ ఇటు రైతుల పంటలనూ కొల్లగొడుతూ కార్పొరేట్లకు కట్టబెట్టడం నేటి పాలకుల వ్యూహం. సంపదను శ్రమజీవులు సృష్టిస్తారు గానీ వట్టిమాటలతో కాదు, ఆ సంపదను మరెవరి దోపిడీకో కట్టబెడితే ప్రజలకు ఎలా లభిస్తుందని విశాఖ ఉక్కు ప్రశ్నిస్తున్నప్పుడు మనకు గురజాడే కనిపిస్తారు.

ప్రజల భాష కోసం...

వలస పాలన కాలంలో తెలుగు వికాసం కోసం, అందునా ప్రజల భాష కోసం పోరాడిన యోధులు గురజాడ అప్పారావు, గిడుగు రామమూర్తి. ఇంగ్లీషు భాషలో వచ్చిన నూతన విజ్ఞానాన్ని ఆహ్వానిస్తూనే సామాన్య ప్రజలకు తెలిసే తెలుగు కావాలని కోరుకున్నారు. ఆ నాటి చాలా మంది పండితులకు సంస్కృతం తప్ప తెలుగు నుడికారం తెలియదు. కింది కులాలు చదువుకోరాదని శాసించిన ఫలితంగానే సంస్కృతంలో బోధన జరిగిందనీ, గ్రాంథికం నడిచిందనీ ఆయన స్పష్టం చేశాడు. కేవలం కొన్ని వర్గాలు మాత్రమే చదువుకునే రోజుల మొదట్లో సంస్కృతం వల్ల, తర్వాత ఇంగ్లీషు వల్ల విద్య అందరికీ అందకుండా పోయింది. కనుకనే ప్రజల భాషగా తెలుగును పెంపొందించుకోవలసిన అగత్యమేర్పడింది. నాటి నిజాం రాజ్యంలో ఈ రెంటికీ తోడు ఉర్దూ భాషాధిపత్యం. ఇవన్నీ ప్రభావం చూపించాయి. ఆనాటికి తెలుగువారికి ఒక మహానగరం లేనందువల్లనే సమగ్రమైన వ్యావహారిక భాష పెంపొందలేదని గురజాడ మద్రాసును ఉదాహరణగా తీసుకుని విశ్లేషించి చెప్పారు. ఇప్పుడు మనం విద్యలో మీడియాలో తెలుగును ఉపయోగించుతున్నామంటే గురజాడ గిడుగు పాత్ర కీలకమైంది. అది కూడా చాలా కాలం పట్టింది. 1960ల వరకూ విశ్వవిద్యాలయాలు కూడా వ్యవహారిక గ్రాంథిక భాషలో వుంటేనే పరిశోధనలు ఆమోదించేవి కావు. 1970లలో గాని తెలుగు మీడియంలో ఉన్నత స్థాయి బోధన రాలేదు. తర్వాత ఒకటి రెండు దశాబ్దాలు గడిచాయో లేదో ప్రపంచీకరణ దెబ్బతో పూర్తిగా ఇంగ్లీషు మీడియం కమ్మేసింది. ఇంగ్లీషు వద్దని ఎవరూ చెప్పరు గానీ మాతృభాషలో ప్రాథమిక విద్య నేర్పితే పసిపిల్లలకు తేలిగ్గా పట్టుపడుతుందనేది విద్యావేత్తలు, భాషావేత్తలు కూడా నిరూపించిన సత్యం. కనీసం రెండు మీడియంలు వుండాలి. అయితే గత, ప్రస్తుత ప్రభుత్వాలు అధికారికంగానే తెలుగులో బోధనను అటకెక్కించాయి. ఇంగ్లీషు మీడియం విప్లవాత్మకమైనట్టు భ్రమపెట్టాయి. మొదటి కవిత, నాటకం ఇంగ్లీషులోనే రాసిన గురజాడకు తెలుగు సెంటిమెంటేమీ కాదు, కానీ రాజకీయాల్లో వయోజన ఓటింగు హక్కులాగే వచ్చిన భాషలో చదువుకోవడం ప్రజల హక్కు. తర్వాత వారు ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు. ప్రజాస్వామ్యం పరిపూర్ణం కావాలంటే భాషా సాహిత్యాల్లోనూ ప్రజాస్వామీకరణ జరగాలని గురజాడ చెప్పాడు. ఈ రెంటికీ వున్న అవినాభావ సంబంధం ఆయన గుర్తించారు. ఇప్పుడు తెలుగు భాష పేరిట చాలా హడావుడి చేసేవారు విద్యారంగంలో వాస్తవ సమస్యలను గుర్తించడమో లేక శాస్త్రీయ విద్యా విధానం రూపొందించడమో చేయరు. కేవలం ఉపన్యాసాలతో సరిపెడుతుంటారు. ఇందుకు భిన్నంగా గురజాడ వ్యవహార భాషలో 'కన్యాశుల్కం' వంటి సాటిలేని నాటకం రాశారు. తద్వారా సంఘ సంస్కరణ మహిళోద్ధరణ అటు చాందసులు ఇటు డంబాచారులు, మరోవైపు పెద్ద పెద్ద మాటలతో బురిడీ కొట్టించే గిరీశాలను స్త్రీలను వేశ్యలుగా మార్చిన కపటత్వాన్నీ చీల్చిచెండాడారు. మధురవాణిని నాయికను చేసి వీరందరికీ పాఠం నేర్పించారు. ఆధునిక మహిళ కొత్త చరిత్ర సృష్టించాలని నిర్దేశించారు.

నిజమైన వారసులు

సాహిత్యంలో నూతన ధోరణులను తొక్కిపట్టడం చాందసులకూ పాలకులకూ పరిపాటి. సి.పి.బ్రౌన్ బయట పెట్టే వరకూ చాందసులు వేమన పద్యాలను వెలికి రానివ్వలేదు. స్వయంగా గురజాడ కుమారుడు రామదాసు పేర్కొన్నట్టు ఆనాడు కమ్యూనిస్టులు ఒక బాధ్యతగా తీసుకుని ఆయన సాహిత్యాన్ని వెలికి తీసి ప్రచురించారు. మాకినేని బసవపున్నయ్య, పులుపుల శివయ్య తదితరులు ప్రత్యేకంగా వారి కుటుంబాలను కలసి పాత రికార్డులు తీయించి పుస్తకాలుగా ప్రచురించారు. అవసరాల సూర్యారావు శారీరక లోపం వున్నప్పటికీ శ్రమపడి గురజాడ రచనలను పరిష్కరించి ప్రచురించారు. ఆనాటి ప్రజాశక్తి, తర్వాత విశాలాంధ్ర ప్రచురణాలయాలు ఆయన సంపుటాలు తీసుకొచ్చాయి. యువజన సంఘాలు గ్రామాలలో దేశభక్తి గీతాన్ని పాడటం, పూర్ణమ్మ కథను బుర్రకథగా మలిచి ఊరూరా చెప్పడం గొప్ప ప్రభావం చూపించాయి. నాజర్ పూర్ణమ్మ ఖండికను బుర్రకథగా మలిచారు. కమ్యూనిస్టులు ఇవన్నీ హైజాక్ చేస్తున్నారంటూ 'కామ్రేడ్ గురజాడ' అని పాలకవర్గాలు ఎగతాళి చేయడమే కాదు. ప్రముఖ సంపాదకులైన నార్ల వెంకటేశ్వరరావు వంటి వారు కూడా 1955 ఎన్నికల వేళ నాటి పత్రికల్లోనే రాశారు. వీటన్నిటినీ అధిగమించి గురజాడ వారసత్వాన్ని ముందుకు నడిపిన ప్రగతిశీల శక్తులే ఇప్పుడూ ఆయన సందేశాన్ని చాటుతున్నాయి.

ఎవరికోసం తన ఉద్యమాన్ని వదులుకోనని ప్రకటించిన ఉక్కు సంకల్పం ఆయన స్వంతం. దేశభక్తితో పాటు ప్రజాస్వామ్యం. ఆధునిక కవిత్వం, ప్రేమ, స్త్రీ సమానత, సంఘ సంస్కరణ వంటి ఎన్నో ఉదాత్త వినూత్న భావాలను నిర్వచించి నిర్వహించి వెళ్లిన గురజాడ ఒక వెలుగు జాడ.

(ఈ రోజు విజయనగరంలో గురజాడ 110వ వర్ధంతి సంస్మరణ కార్యక్రమం)

తెల్ల పెయింటు

సెటైర్

> **ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కొత్తగా నాలుగు కార్మిక చట్టాలను తెచ్చింది. ఇరవై తొమ్మిది చట్టాలను నాలుగుగా కుదించి తీయనైన భాషతో వాటిని అమల్లోకి తెచ్చినామని ప్రకటించింది. కార్మిక సంఘాలు మాత్రం వీటిని నల్లచట్టాలనే పిలుస్తున్నాయి. కాని ప్రభుత్వం ఇవి మంచి చట్టాలని, వాటికి తెల్ల పెయింటు పూసి మరీ వాదిస్తోంది. కొన్ని పత్రికలు తప్ప మిగతా పత్రికలు ఇంకాస్త ముందుకు పోయి దానిపై మంచి మంచి రంగులు పూసేసి తమ భక్తిని చాటుకుంటున్నాయి. ఆ పెయింటు తొలగించి చూస్తే లోపల నల్లగా ఉందని తెలిసిపోతుంది.**

నలుపు తెలుపు అంటే ఏమిటి అనడిగితే సమాధానాలేమొస్తాయి అని సందేహం కలిగింది ఒకరికి. ఇంక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే తెలుసుకునే ప్రయత్నం చేశారట.

యాభై దాటినోళ్ళని అడిగితే నలుపు తెలుపు సినిమాలుండేవి అన్నారట. ముప్పై దాటినోళ్ళని అడిగితే వెలుతురు, చీకటి అన్నారట. సరే విద్యార్థులను అడుగుదామని ప్రయత్నిస్తే బోత్ ఆర్ డిఫరెంట్ కలర్స్ అంటే రెండూ వేర్వేరు రంగులన్నారట. ఇక శాస్త్రజ్ఞుల్ని అడిగితే ఏడు రంగులు కలిస్తే తెలుపు, ఏ రంగూ లేకపోతే నలుపు అన్నారట. ఆధ్యాత్మిక విషయాలు మాట్లాడే ఇంకో వ్యక్తినడిగితే తెలుపు అంటే వెలుగు ఉంది వెలుగు లేదు అని రెండే ఉన్నాయి భక్తా. అంతే కాని చీకటి, నలుపు అన్నవి లేనే లేవు అన్నాడట. అంతటితో ఆగక వెలుగంటే జ్ఞానము, నలుపంటే అజ్ఞానము అనే అవకాశమూ ఉంది. మహాకవి శ్రీశ్రీని ప్రశ్నలు జవాబులు అన్న శీర్షిక నిర్వహిస్తున్నప్పుడు ఇదే ప్రశ్న అడిగి ఉంటే ఎలాంటి సమాధానమొచ్చేదో ఊహించుకోవాలనుంది.

ఇప్పుడంటే కంప్యూటర్లు, ట్యాబులు, సెల్లులు ఇలా వచ్చాయి కాని ఒకప్పుడు రచయితలు కాగితంపైనే కదా రాసింది. వారి మిత్రులు, సహ రచయితలు ఎందుకు తెల్లని కాగితాన్ని నల్లని సిరాతో రాసి వ్యర్థం చేస్తావని తమాషా పట్టించేవాళ్ళు. తరువాత కాగితాన్ని వేస్టు చేసి అడవులను నాశనం చేస్తున్నావు అని కూడా అన్నారు. ఏమైనా ఇక్కడ తెల్లని పేపరు గురించి చెప్పడానికే. మెమొరీని నింపేస్తున్నారని అంటే సరిపోతుంది ఇప్పుడు. అలా ఐనప్పుడు కంప్యూటర్ ఇతర సాధనాలు నిదానంగా పనిచేస్తాయి.

తెల్లని చందమామపై నల్లని మచ్చల గురించి కూడా ఎన్నో కవితల్లో, కథల్లో, నవలల్లో వచ్చింది. అవి సినిమాలకు కూడా పాకాయి. అంతటి తెల్లనైన చంద్రుడికే మచ్చ ఉన్నప్పుడు నీవెంత అని ఎవరిమీదైనా నిందలు వస్తే ప్రస్తావించేవాళ్ళు.

ఇవన్నీ చూస్తే తెలుపు నలుపుల దోస్తీ ఇప్పటిది కాదని తెలుస్తుంది. మనుషులకు మాత్రమే రంగులు కనిపిస్తాయని పక్షులకు, జంతువులకు అన్నీ నలుపు తెలుపుల్లోనే కనిపిస్తాయని చాలామంది అపోహ పడుతుంటారు. కాని వాటిల్లో కొన్నింటికి, ఇంకా కొన్ని చేపలు కూడా మనుషులకంటే ఎక్కువ రంగుల్ని స్పష్టంగా చూడగలుగుతాయని పరిశోధనల్లో తేలింది. ఇదంతా ఎందుకంటే తెల్లని కాంతి ఏడు రంగుల మిశ్రమము అని చిన్నప్పుడు చదువుకున్నాము కదా అది గుర్తు చేయడానికి.

ఏ ఎండకా గొడుగు పడతారని సామెత. ఈ సామెత చెప్పి కొందరిని వెక్కిరిస్తుంటారు కూడా. అంటే పరిస్థితులకు అనుగుణంగా ఎవరికి తగినట్టు వారితో మాట్లాడతారని అర్థం. వర్షానికి ఏ గొడుగైనా పట్టొచ్చు కాని ఎండలో మాత్రం నల్లని గొడుగు పనికి రాదు. దానివల్ల ఆ గొడుగు సూర్యకాంతిని బాగా పీల్చి మనకు ఇంకా వేడి కలిగేటట్టు చేస్తుంది. అందుకే లేత రంగులున్న గొడుగులనే వాడాలి ఎండలో. వేసుకునే బట్టలకు కూడా ఈ సూత్రం పనిచేస్తుంది.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కొత్తగా నాలుగు కార్మిక చట్టాలను తెచ్చింది. ఇరవై తొమ్మిది చట్టాలను నాలుగుగా కుదించి తీయనైన భాషతో వాటిని అమల్లోకి తెచ్చినామని ప్రకటించింది. కార్మిక సంఘాలు మాత్రం వీటిని నల్లచట్టాలనే పిలుస్తున్నాయి. కాని ప్రభుత్వం ఇవి మంచి చట్టాలని, వాటికి తెల్ల పెయింటు పూసి మరీ వాదిస్తోంది. కొన్ని పత్రికలు తప్ప మిగతా పత్రికలు ఇంకాస్త ముందుకుపోయి దానిపై మంచి మంచి రంగులు పూసేసి తమ భక్తిని చాటుకుంటున్నాయి. ఆ పెయింటు తొలగించి చూస్తే లోపల నల్లగా ఉందని తెలిసిపోతుంది. ప్రపంచీకరణ మొదలైనప్పుడు ఎలాగైతే భాష మారిందో దాన్ని మించి ఇప్పుడు అతి తియ్యనైన భాషలో శ్రమశక్తి నిధి అని, స్వాతంత్ర్యానంతరం చేపట్టిన సమగ్ర కార్మిక, ప్రగతిశీల సంస్కరణలు తెచ్చామని ప్రభుత్వం చెబుతోంది. ఇవి కార్మికులకు మరింత సాధికారత కల్పిస్తాయని ఒక పక్క అంటూనే వ్యాపారాన్ని సులభతరం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) చేయడంతో పాటు దానిని ప్రగతిబాట పట్టిస్తాయని ... అదే రంగో తెలియదు కాని కార్మికుల చెవుల్లో రంగురంగుల పూలు పెడుతోంది ప్రభుత్వం.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్మికులకు సంబంధించి చేశారా లేక పెట్టుబడి పెట్టేవాళ్ళకా? అంతకు ముందు కాని, ఈ నల్లచట్టాలను తెచ్చిన వెంటనే కాని వారి మాటలు చూస్తే మనకెన్నో విషయాలు బోధపడతాయి. 'రండి...మా దేశంలో పెట్టుబడులు పెట్టండి, చట్టాలను సులభతరం చేశాం, మీకెటువంటి అడ్డంకులు ఉండవ'ని ఆహ్వానిస్తోంది ప్రభుత్వం. పెట్టుబడిదారులకు సులభతరం చేశారంటే చెప్పకుండానే కార్మికులకు, వారి హక్కులకు భంగం కలిగిస్తున్నామన్న అర్థం దాగుంది దాంట్లో. ఉదాహరణకు వందమంది కార్మికులు దాటితే ప్రభుత్వం దగ్గర అనుమతి తీసుకోవాలని ముందున్న నిబంధనను మూడు వందలు చేశారంటేనే దాని నల్లరంగు బయట పడింది. ఆ నిబంధన మూడు వందలు దాటిన కంపెనీలకే వర్తిస్తుందని చెప్పకనే చెప్పారు. ఇది ఎవరికి ప్రయోజనం?

మహిళలు రాత్రిపూట పనిచేయడంపై ఉన్న నిబంధనలు తొలగించామని చెబుతున్నారు. ఇప్పుడే వారికి సరైన రక్షణనివ్వలేని ప్రభుత్వాలు మహిళలకు రాత్రిళ్ళు భద్రత ఎలా కల్పిస్తారు? ఇక నలభై ఏళ్ళ వయసు దాటిన కార్మికులకు వైద్యపరీక్షలు చేయిస్తామని చెబుతున్నారు. అలా చేసేటప్పుడు యాజమాన్యానికి వ్యతిరేకంగా ఉన్నారనుకుంటే ఆ పరీక్షల్లో వారి ఆరోగ్యం బాగాలేదని చెప్పి తీసేసే వీలుంటుంది. చట్టంలోని ఈ పాయింటు నల్లనిదా? తెల్లనిదా? యాభైమందికి పైన ఒకేసారి సెలవు పెడితే సమ్మె చేసినట్టేనంట. ఏ పండగో, పబ్బమో లేదా కార్మికుల మహాసభలో వచ్చినప్పుడు ఈ నిబంధన ఎవరికి మంచిది? తమ భావజాలానికనుగుణంగా కుంభమేళాలు తదిరాలకు ఇది వర్తించదని సడలింపు ఇచ్చినా ఇస్తారని సులభంగా ఊహించొచ్చు. ఇక వేతనం నిర్వచనాన్ని మార్చారు. ఇది కార్మికులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ పెయింటు పూసిన చట్టాల అసలు రంగు నల్లనిదని, అది కార్మికుల జీవితాలను చీకటిమయం చేస్తుందని కార్మిక సంఘాలు చెబుతున్నది అక్షరాలా నిజం.



దుష్టచతుష్టయం గురించి భారతంలో రాశారు కాని నేటి ఆధునిక భారతంలో ఈ నాలుగు నల్ల చట్టాలే కార్మికుల పట్ల నిజమైన దుష్టచతుష్టయమనుకోవాలి. కార్మికుల ఐక్యతను కులాలు, మతాల ద్వారా గండికొట్టొచ్చన్న వారి ఆలోచనలు ఈ నల్ల చట్టాల వ్యతిరేకతను ఎదుర్కోవడంలో వాడుకోవచ్చునన్న ఆలోచన తప్పని కార్మికులు నిరూపిస్తారు. శ్రమశక్తే వారి కులమని తెలుసుకున్నాక నాలిక కరుచుకొనేది, ముక్కు మీద వేలేసుకునేది ప్రభుత్వమే. ఎందుకంటే వారు ఎర్రజెండాలు పట్టుకొని నల్ల బ్యాడ్జీలు ధరించి ఈ నల్ల చట్టాలను వెనక్కు తీసుకుపోయేవరకు ఆగకుండా పోరాటం చేస్తారు. చరిత్రను అబద్ధాలతో నింపే వారికి ఈ చారిత్రక సత్యం అప్పుడు తెలుస్తుంది.

- జంధ్యాల రఘుబాబు
సెల్ : 9849753298

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

అభిప్రాయం

ఆ చాదస్తం చిన్నారులకేల?

విదేశాలలో మంచి చదువులు చదువుకున్న వాడని మంత్రి లోకేష్ గారికి పేరుంది. అలాగే ఉండాలి ఆయన ఆలోచనలు కూడా. మంచి విద్యావంతుడైన ఆయన...పరమ చాదస్తుడైన చాగంటి కోటేశ్వరరావు చేత రాష్ట్ర ప్రజలకు నీతులు, విలువలూ ప్రవచనాలు చెప్పించటం ఏమిటి? అని జనం నవ్వుకుంటున్నారు. మగవారు స్నానం చేసిన తరువాత విడిచిన గోచిపాత, ఆయన భార్య మాత్రమే ఉతకాలని చెప్పే పరమ చాదస్తుడు చాగంటి వారిని సలహాదారునిగా పెట్టుకోవటం ప్రభుత్వం చేసిన తప్పు. ఇలాంటివారి ప్రవచనాలు మహిళా లోకాన్ని కించపరచేవిగా ఉన్నాయి. విద్యార్థులకు కూడా ఆయన ప్రవచనాలను పాఠ్యాంశాలలో చేరుస్తానని లోకేష్ ప్రకటించటం విచారకరం. ఇటీవల ఒక కార్యక్రమంలో ఆయనతో కలసి చాదస్తాలను ప్రజలకు వినిపించటం ఏమిటో అర్థంకావటంలేదు. ప్రజలను ఈ ప్రభుత్వాలు ఎటు తీసుకుపోతున్నాయో తెలియటంలేదు. మొన్న ఒక మోసకారుడైన సాయిబాబా శతజయంతిని ప్రభుత్వపరంగా జరిపారు. ప్రధానులూ ..రాష్ట్రపతులూ ..గవర్నర్లూ వచ్చారు. అది వారి వ్యక్తిగతం అయితే బాగుండేది. కానీ అధికారికంగా జరిపారు. ఆ తర్వాత చాదస్తుడు చాగంటిని ప్రోత్సహిస్తున్నారు. లౌకికరాజ్యంలో ఇలాంటివి చెయ్యకూడదు. ఇకనయినా చాదస్తాలు ఆపాలి. ఒక విద్యామంత్రిగా విద్యార్థులను విజ్ఞానవంతులుగా తయారు చేయండి. శాస్త్రీయ విద్యను అందించండి... ప్రశ్నించేతత్వాన్ని పెంచండి. అపుడే విద్యార్థిలోకం బాగుపడుతుంది.

- నార్నె వెంకట సుబ్బయ్య.

విదేశీ బ్యాంకుల నియంత్రణ నుంచి
భారత బ్యాంకులకు రక్షణ చర్యలు అవసరం

- కేంద్రమంత్రి నిర్మలకు సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ లేఖ

న్యూఢిల్లీ: విదేశీ ఆర్థిక సంస్థల నియంత్రణ నుంచి భారతీయ బ్యాంకుల రక్షణకు జోక్యం చేసుకోవాలని కోరుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఎంపీ, సిపిఎం నాయకులు డాక్టర్ జాన్ బ్రిట్టాస్ లేఖ రాశారు. బ్యాంకింగ్ రంగంలో ఎఫ్‌డీఐ ఆమోద చట్రాన్ని సమీక్షించాలని, కాథలిక్ సిరియన్ బ్యాంక్ (సిఎస్‌బి) ఉద్యోగులు తమ సేవా పరిస్థితుల రక్షణతో పాటు చట్టబద్ధంగా తప్పనిసరి బిపిఎస్-అనుసంధాన వేతన సవరణలు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

సిఎస్‌బితో పాటు, లక్ష్మీ విలాస్ బ్యాంక్, యెస్ బ్యాంక్, ఆర్‌బీఎల్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ , యాక్సిస్ బ్యాంక్‌తో సహా అనేక బ్యాంకులు ఇప్పుడు పూర్తి లేదా పాక్షిక విదేశీ పెట్టుబడులను కలిగి ఉన్నాయని అన్నారు.

కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్ గ్రూప్ సిఎస్‌బిని కొనుగోలు చేయడం భారతదేశ బ్యాంకింగ్ విధానంలో ఆందోళనకరమైన మార్పును , ఈ రంగంలోకి విదేశీ చొరబాటు యొక్క విస్తృత ధోరణిని సూచిస్తుందని ఆయన హైలైట్ చేశారు. ఇది భారతీయ బ్యాంకుల జాతీయం చేయబడిన స్వభావాన్ని మారుస్తోందని అన్నారు. 'ఒకప్పుడు చిన్న రుణగ్రహీతలు, రైతు లు , వ్యవస్థాపకులకు సేవలందించిన ప్రజల బ్యాంకు అయిన సిఎస్‌బి, వ్యవసాయ, విద్య, గహనిర్మాణం, చిన్న వ్యాపార రుణాలను గణనీయం గా తగ్గించింది. అదే సమయంలో కార్పొరేట్ రంగానికి రుణాన్ని విస్తరిస్తోంది. పొదుపు ఖాతాను తెరవడానికి బ్యాంకులో ఇప్పుడు కనీసం రూ.పదివేలు డిపాజిట్ చేయవలసి ఉంటుందని నివేదికలు సూచిస్తున్నాయి' అని బ్రిట్టాస్ పేర్కొన్నారు. 'గత తొమ్మిది సంవత్సరాలలో కాంట్రాక్టు నియామకాలు పెరగడం, శాశ్వత నియామకాలు లేకపోవడంతో సిఎస్‌బి యొక్క శాశ్వత సిబ్బంది సంఖ్య 2015లో 2,906 నుంచి 906కి తగ్గింది. విదేశీ టేకోవర్ తర్వాత, అధికారుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 58కి తగ్గించింది' అని ఆయన అన్నారు. జాతీయ ఆర్థిక స్థిరత్వానికి కీలకమైన బ్యాంకులపై విదేశీ సంస్థలు నియంత్రణ సాధించకుండా నిరోధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని బ్రిట్టాస్ ఆర్థిక మంత్రిని కోరారు.

రోడ్లు రక్తసిక్తం

- వేర్వేరు ప్రమాదాల్లో ఏడుగురు దుర్మరణం
- మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు

బణీత్ గౌడ మృతదేహాన్ని తీసుకొస్తున్న కుటుంబ సభ్యులు

ప్రాణాలు కోల్పోయిన మీనాక్షి , సతీష్ కుమార్

ప్రజాశక్తి- యంత్రాంగం

రోడ్లు రక్తసిక్తమయ్యాయి. శనివారం జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు దుర్మరణం చెందారు. వీరిలో ఐదుగురు ఒకే కుటుంబానికి చెందిన వారు. పోలీసుల కథనం ప్రకారం... కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా బంగారుపేటకు చెందిన ఒక కుటుంబం కర్నూలు జిల్లా మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి ఫార్చ్యూనర్ కారులో వెళ్తోంది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ మలుపు వద్ద వీరి కారును ఎదురుగా వస్తున్న మారుతి స్విఫ్ట్ కారు బలంగా ఢీకొట్టింది. దీంతో, ఫార్చ్యూనర్ కారులోని కర్ణాటకకు చెందిన వెంకటేశప్ప (76), ఆయన కుమారుడు సతీష్ కుమార్ (34), కోడలు మీనాక్షి (32), మనువళ్లు బణీత్ గౌడ (5), రిత్విక్ (4) అక్కడికక్కడే మృతి చెందారు. కారు డ్రైవర్, మరో మహిళ గాయాలతో బయటపడ్డారు. ప్రమాదానికి అతివేగం, పొగ మంచు కారణమని చెప్తున్నారు. ఫార్చ్యూనర్ కారులో ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడంతో ఆ కారులోని ముగ్గురు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంపై డిఐజి కోయ ప్రవీణ్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పజెప్తామన్నారు. సబ్ కలెక్టర్ కొండయ్య, ఎఎస్‌పి హుస్సేన్ పీరా, ఆదోని డిఎస్‌పి భార్గవి, తహశీల్దార్ శేషఫణి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎమ్మిగనూరు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణా జిల్లా కంకిపాడు మండలం నెప్పల్లి వద్ద బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొమటిగుంటలాకు చెందిన సందోలు నరసింహులు (45), ఉయ్యూరుకు చెందిన పచ్చిగళ్ల దానియేలు (25) అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలాన్ని సిఐ మురళీకృష్ణ, ఎస్ఐ సందీప్ పరిశీలించారు. కంకిపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

FINKURVE FINANCIAL SERVICES LIMITED

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం **05.12.2025**న **10:00** గంటలకు **Finkurve Financial Services Limited** లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం **Augmont Gold For All, # D. NO. 2-8-232, Opposite Swarna Apartment, VTPS Road, Ibrahimpatnam, NTR Dist. Vijayawada, Andhra Pradesh, Pin - 521456.** వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

IBRAHIMPATNAM Arvog Branch : IBRA-29114, IBRA-52108.

For More Details, Contact : Pappuru Nagaraju, Mob. 9704755679

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేతగా తేజస్వి యాదవ్

పాట్నా : బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేతగా తేజస్వియాదవ్ వ్యవహరించనున్నారు. రాష్ట్రంలోని ప్రతిపక్షాల ఐక్య వేదిక 'మహాగఠ్‌బంధన్' తరపున ఎన్నికైన శాసనసభ్యులు శనివారం సమావేశమై.. అసెంబ్లీ ప్రతిపక్షనేతగా తేజస్వియాదవ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిసెంబర్ 1 నుంచి ఐదురోజుల పాటు బీహార్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన 243 మంది సభ్యులందరూ ప్రమాణస్వీకారం చేయనున్నారు. కాగా, ఆర్‌జెడి ఎమ్మెల్యే భాయ్ వీరేంద్ర మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్ర శాసనసభలో మహాగఠ్‌బంధన్ నేతగా తేజస్వియాదవ్ ఎన్నికయ్యారు. వాస్తవానికి ఆయన అసెంబ్లీలో మా పార్టీకి నాయకుడు కూడా అవుతారు అని ఆయన అన్నారు.

షష్టిపూర్తి వేళ సప్తపది

- 62 ఏళ్ల వయసులోఆస్ట్రేలియా ప్రధాని వివాహం

సిడ్నీ : ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్ శనివారం నాడు 62 ఏళ్ల వయసులో వివాహం చేసుకుని రికార్డులెక్కారు. ఆయన చిరకాల స్నేహితురాలైన జోడీ హెడెన్‌ను ఆయన జీవితభాగస్వామిగా చేసుకున్నారు. అయితే ప్రధానమంత్రి హోదాలో ఒక వ్యక్తి వివాహం చేసుకోవడం ఇదే తొలిసారి. కాన్‌బెర్రాలోని ఆంథోనీ అధికారిక నివాసం 'ది లాడ్జ్ గార్డెన్స్'లో అత్యంత సన్నిహితుల మధ్య వీరి వివాహ వేడుకలు జరిగాయి. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా ఆంథోనీ వెల్లడించారు. ఇరువురు తన జీవిత భాగస్వామి చేతిని పట్టుకొని నడుస్తున్న వీడియోను పంచుకున్నారు. కాగా.. ఆంథోనీకి ఇది రెండో వివాహం. 2019లో ఆయన భార్యకు విడాకులిచ్చారు. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు.

90వ పడిలో పంచాయతీకి పోటీ

తిరువనంతపురం : అక్షరాస్యత, మానవ వికాస సూచీల్లో అగ్రస్థానంలో ఉన్న కేరళలో ఆసక్తికర అంశాలకు కొదవ ఉండదు. వచ్చే నెలలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల బరిలో 90 ఏళ్ల నారాయణ్ నాయర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తుండటం జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించింది. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అయిన నారాయణ్ అతుమన్నూర్ గ్రామ పంచాయతీ రెండో వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగుతున్నారు. తెల్ల చొక్కా, ధోతీ ధరించిన నారాయణ్ వణకుతున్న స్వరంతోనే ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఈ వయసులో పోటీకి దిగడంపై ఓ విలేకరి ప్రశ్నించగా ఆయన బదులిస్తూ.. వయసు దేనికీ అడ్డుకాదన్నారు. వార్డు అభివృద్ధి చెందాలనే పోటీ చేస్తున్నానని, విజయం సాధిస్తాననే నమ్మకం ఉందని అన్నారు. నారాయణ్ గుర్తు కెటిల్. కేరళలో డిసెంబరు 9, 11 తేదీల్లో పోలింగ్ జరగనుండగా..13న ఫలితాలు వెలువడనున్నాయి.

తీవ్ర జ్వరంతో.. ముగ్గురు చిన్నారులు మృతి

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తీవ్ర జ్వరంతో బాధ పడుతూ గంటల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. ఈ ఘటనపై అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నెబువా నౌరంగియా బ్లాక్‌లోని గులర్గిడియా తోలా గ్రామంలో పింటు గౌర్ అనే వ్యక్తి కుమార్తె మంజు(7) వారం క్రితం అనారోగ్యానికి గురైంది. స్థానిక వైద్యుడి వద్ద చికిత్స అందించినప్పటికీ బాలిక కోలుకోలేదు. ఈ క్రమంలో మరో ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆ తర్వాత కొన్ని గంటలకే గౌర్‌కు చెందిన చిన్న కుమార్తె ఖుషి (3), కుమారుడు కృష్ణ (5) జ్వరంతో మృతి చెందారు. దీంతో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి.. గ్రామంలోని మిగిలిన పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యు.ఎం.ఎఫ్.బి విజయవాడ బ్రాంచి (53130)
ప్లాట్ నెం.14, బ్లాక్ నెం.86, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:

ఋణగ్రహీతలు: 1. శ్రీ రాజ రాజేశ్వరి ట్రేడర్స్, చిరునామా: ప్రొప్రయిటర్: శ్రీమతి బాస లక్ష్మి రజని, పార్ట్ ఎ, 54-2/2-1, కోటిరెడ్డి రోడ్డు, ఆటో నగర్, విజయవాడ-520007. **2. బాస లక్ష్మి రజని,** చిరునామా: 56-10-14ఎ, గ్రౌండ్ ఫ్లోర్, పండిట్ కాలనీ, 3వ రోడ్డు, పంట కాలువ, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యు.ఎం.ఎఫ్.బి విజయవాడ బ్రాంచి (53130) వారికి శ్రీమతి బాస లక్ష్మి రజని గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **యు.ఎం.ఎఫ్.బి విజయవాడ బ్రాంచి (53130),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 08-01-2025** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6/8తో కలిపి **ది. 15-10-2025**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

ఆంధ్రప్రదేశ్, ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ తూర్పు (గుణదల), కృష్ణాజిల్లా, ప్రసాదంపాడు గ్రామం మరియు పంచాయతీ, జిల్లా రిజిస్టర్ ఆఫ్ ఫైల్, ఆర్.ఎస్.నెం.69/11, డి.నెం.6-192లో మజ్జి హాబిటాట్ అనే పేరు గల అపార్ట్‌మెంట్‌లో మొదటి అంతస్తులో 906.0 చ.అ.ల ఫ్లాట్ ప్లింత్ ఏరియా, 194 చ.అ.ల కామన్ ఏరియా, 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు పార్కింగ్ నీటి పారుదల, మార్గాలు మరియు మెట్లు మొదలైన వాటిపై సాధారణ వినియోగాలతో కూడిన ఫ్లాట్ నెం.ఎఫ్3. **ఆస్తి యొక్క హద్దులు: ఉత్తరం:** కె. పట్టాభి రామయ్య ఇతరులకు విక్రయించిన ఆస్తి, **దక్షిణం:** పంచాయతీ బజార్, **తూర్పు:** కె. నాగేశ్వరరావు మరియు ఉమ్మడి బజార్ ఆస్తి, **పడమర:** ఎం. మాలకొండయ్య గారి ఆస్తి. **ఆస్తి హద్దులు (ఫ్లాట్): ఉత్తరం:** మెట్లు మరియు ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, కామన్ కారిడార్, **తూర్పు:** ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం.

తేది: 18-11-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎయిర్‌బస్ విమానాలకు 'వడదెబ్బ'!

- సోలార్ రేడియేషన్‌తో పెను ముప్పు
- నిలిచిపోనున్న 6 వేలకు పైగా ఎయిర్‌బస్ విమానాలు



న్యూఢిల్లీ : విమానాలకు వడదెబ్బ ఏమిటని ఆలోచిస్తున్నారా? ఇది నిజం. సూర్యుని నుండి వెలువడే అతి నీల లోహిత కిరణాలు, విద్యుదయస్కాంత తరంగాల ప్రభావం (సోలార్ రేడియేషన్) కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆరు వేలకు పైగా ఎయిర్‌బస్ విమానాలు నిలిపివేస్తున్నారు. వినడానికి ఆశ్చర్యంగానే వున్నా ఇది నిజం. ఎయిర్‌బస్‌కు చెందిన విమానాల్లో సాఫ్ట్‌వేర్ ఆధునీకరించాల్సి వుందని స్వయంగా ఆ సంస్థే ఒక ప్రకటన చేసింది. గత 55ఏళ్ల ఎయిర్‌బస్ చరిత్రలో ఇలా ఇన్ని విమానాలను నిలిపివేయడం ఇదే తొలిసారి. ఇటీవల జరిగిన ఒక సంఘటనలో ఎయిర్ బస్ విమానం తీవ్రమైన సౌర రేడియేషన్‌కు గురైందని, దాని వల్ల విమానం ఎగిరేందుకు, నియంత్రించేందుకు అవసరమైన కీలక వ్యవస్థల డేటా కరప్ట్ అయిపోయిందని, అందుకే విమానాలను నిలిపివేయాలని భావించినట్లు ఎయిర్‌బస్ తెలిపింది. అక్టోబరు 30న మెక్సికోలోని కాన్‌కన్ నుండి అమెరికాలోని న్యూయార్క్‌కు బయలుదేరిన జెట్ బ్లూ ఎ320 విమానంలో వున్నట్టుండి సాంకేతిక సమస్య తలెత్తింది. ఒక్కసారిగా విమానం ప్రయాణిస్తున్న ఎత్తు 35వేల అడుగుల మేరా పడిపోయింది. వెంటనే అప్రమత్తమైన పైలట్లు విమానాన్ని దారి మళ్ళించి అత్యవసరంగా ఫ్లోరిడాలోని థంపా విమానాశ్రయంలో దించేశారు. ఒక్కసారిగా విమానం వేల అడుగులు కిందకు రావడంతో ఆ విమానంలో కొంతమంది ప్రయాణికులు కూడా గాయపడ్డారు. దాంతో సాఫ్ట్‌వేర్‌ను ఆధునీకరించాల్సి వుందని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ కూడా పేర్కొనడం దర్యాప్తు చేసింది. ఎలివేటర్ ఎలిరాన్ కంప్యూటర్ (ఇఎల్‌ఎసి) వ్యవస్థలో సాఫ్ట్‌వేర్ దెబ్బతిన్నట్లు గుర్తించింది. దీనికి సోలార్ రేడియేషన్ కారణమని కూడా గుర్తించారు. ఈ సాఫ్ట్‌వేర్ విమానం ఎత్తును, ఇతర వ్యవస్థలను నియంత్రిస్తుంది. సౌర జ్వాలల కారణంగా ఎత్తైన ప్రదేశాల వద్ద ఒక్కసారిగా ఈ డేటా కరప్ట్ అయిపోతుంది. దీనివల్ల నావిగేషన్, ఫ్లైట్ కంట్రోల్ డేటా వంటివి చెరిగిపోతాయి. అటువంటి సమయాల్లో విమానాల భద్రతకు ముప్పు వాటిల్లుతుంది.

మనకు తెలిసి జరిగిన సంఘటన ఇదొక్కటే అయినా దీనిపై విశ్లేషణ జరిపిన నేపథ్యంలో ఎ320 సియో, ఎ320 నియో వేరియంట్ల విమానాలకు విస్తృతంగా ముప్పు పొంచి వుందని వెల్లడించింది. ఈ పరిస్థితుల్లో ముందు జాగ్రత్త చర్యగా అన్ని ఎయిర్ బస్ ఎ320 విమానాలకు ఇటువంటి సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయడం అవసరమని సంస్థ భావించింది. దాదాపు ఆరువేల విమానాలు నిలిచిపోనున్న నేపథ్యంలో అమెరికన్ ఎయిర్‌లైన్స్, డెల్టా, ఇండిగో వంటి విమానయాన సంస్థలు తీవ్రంగా ప్రభావితం కానున్నాయి. పైగా హాలిడే సీజన్‌లో ఇలా జరగడం వల్ల ఇబ్బంది మరింత పెరగనుంది. అయినా ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమిచ్చి ఎయిర్‌బస్, ఇఎఎస్ఎ(యూరోపియన్ యూనియన్ ఏవియేషన్ సేఫ్టీ ఏజెన్సీ) నవంబరు 28న అత్యవసర ఎయిర్‌వర్తీనెస్ డైరెక్టివ్(ఇఎడి) జారీ చేశాయి. తిరిగి కార్యకలాపాలు ప్రారంభించడానికి ముందుగా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించాయి. దాదాపు 5వేల ఎ320 విమానాలకు ఇఎల్‌ఎసి యూనిట్లను ఏర్పాటు చేసే సాఫ్ట్‌వేర్ లేదా హార్డ్‌వేర్‌ను మార్చాల్సి వుంటుంది. సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయడానికి కొద్ది గంటలు సరిపోతుంది. ఒకవేళ హార్డ్‌వేర్‌ను మార్చాల్సివస్తే మాత్రం కొంచెం ఆలస్యమవుతుందని పేర్కొంది.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యరింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో విలీనమైంది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)** బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

2	752	2.07	పల్లం	సింహాద్రి వీరభద్రారావు తండ్రి: వెంకన్న	746	754	753	751	--
	777/2	6.03	మెరక		784	776	777-3	109	తాడిచెట్లు గార్డెన్, ఇంటర్నల్ కోకోమొక్కలు, కొబ్బరిచెట్లు -120,బోర్-1,నెమలి చెట్టు-1,పనస చెట్టు-1
3	752	2.08	పల్లం	సింహాద్రి వీర వెంకట బాపినీడు తండ్రి: వెంకన్న	746	754	753	751	--
	777/2	6.03	మెరక		784	776	777-3	109	తాడిచెట్లు-4, బోర్-1, ఆర్‌సిసి షెడ్-1
4	1558-3A	0.25	మెరక	సోమంగి నాగేశ్వరరావు తండ్రి: భీమరాజు	1558-1	1558-5	1589	1558-4	--
5	1558-4A	1.05	మెరక	సోమంగి నాగేశ్వరరావు తండ్రి: భీమరాజు	1558-1	1558-5	1589	1558-4	--
6	1054-1	3.00	మెరక	తెల్లం చిన్నమ్మ W/o. రాముడు	1063	1119	1012	1052	జీడిమామిడి ఇంటర్నల్ క్రాప్ కాటన్
7	1027-1A	2.83	మెరక	కొమరం ముత్యాలమ్మ భర్త: సింగరాజు	1028	1027/2	1169	1033	జీడిచెట్టు
8	191-2	1.85	మెరక	గేలం సత్యనారాయణ S/o. వెంకటరావు	187	190	191-3	191-1	పామ్ ఆయిల్-15
9	12	3.31	మెరక	ధర్మల సావిత్రి W/o. రాజు	10, 11	15, 14	28	13	బోర్-1,మామిడి-1,టేకు -2, పాంఆయిల్-30
10	639/1	2.84	మెరక	ఓడల సరోజినీ భర్త: సతీష్	638	639-2	632	640	తాడి చెట్లు-30
	641/1	4.08	పల్లం		642,643	641-2	640	649	బోర్-1,పామ్‌ఆయిల్‌తోట టేకు-2,తాడిచెట్లు-40
11	767/3	1.20	మెరక	కంబంపాటి లక్ష్మణ్‌రావు తండ్రి: గంగరాజు	767-2	767-4	768	775	బోర్-1
12	767/1	2.42	మెరక	కంబంపాటి శోభారాణి భర్త: వి.ఎన్.లక్ష్మినారాయణ	774	767-2	768	775	బోర్-1
13	444/2	1.00	మెరక	పైడా రామలక్ష్మి భర్త: సత్యనారాయణ	656, 858	648	643	644-1	--
14	651/2	1.97	మెరక	అమ్మిశెట్టి ఆదిలక్ష్మి భర్త: కృష్ణమోహన్	650	664	629	651-1	--
15	67/1C	1.23	మెరక	కుంజం భవాని భర్త: సూరిబాబు	అంతర్వేది గూడెం గ్రామం	67-2	19, 66	అంతర్వేది గూడెం గ్రామం	--
	మొత్తం:	46.01							

సం/- **కె.ఆంజనేయులు**
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ),
వి.ఆర్.పురం యూనిట్-2, చింతూరు

సం/- **యస్.సరళావందనం,** భూసేకరణాధికారి మరియు
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

ఆ బస్సులను తక్షణమే ఆపేయండి

- భద్రతా నియమాలు పాటించకపోవడంతోనే ప్రమాదాలు
- స్లీపర్ బస్సులపై రాష్ట్రాలకు ఎన్‌హెచ్‌ఆర్‌సి మార్గదర్శకాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఇటీవల స్లీపర్ బస్సుల కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల పట్ల జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రత్యేకించి మన రాష్ట్రంలోని కర్నూలు, రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో జరిగిన ప్రమాదాలపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ ఘటనలపై పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో పౌరల జీవించే హక్కుకు భంగం కలగరాదని ఎన్‌హెచ్‌ఆర్‌సి పేర్కొంది. ఈ ప్రమాదాలకు గల కారణాలను, భద్రతాపరమైన పరిశీలనలతో తమకు నివేదిక ఇవ్వాలని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ (సిఐఆర్‌టి)ని ఆదేశించింది. ఈ సంస్థ అందించిన నివేదికను పరిగణలోకి తీసుకొని ఇలాంటి ఘోర ప్రమాదాలు భవిష్యత్‌లో జరగకుండా చర్యలు చేపట్టాలని, భద్రతా నిబంధనలను పాటించని స్లీపర్ బస్సులను తక్షణమే ఆపేయించాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ మేరకు ప్రయాంక్ కనూంగక్ష నేతృత్వంలోని ఎన్‌హెచ్‌ఆర్‌సి శనివారం నాడు రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు పలు మార్గదర్శకాలను జారీ చేసింది.

ఎన్‌హెచ్‌ఆర్‌సి మార్గదర్శకాలు

- ఎఐఎస్-052, ఎఐఎస్-119 నిబంధనల మేరకు వాహనాలు ఉండేలా రిజిస్ట్రేషన్, రెన్యూవల్ సమయంలో చర్యలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి.
- బస్-బాడీ బిల్డింగ్ సంస్థలు, వాహనాల ఆపరేటర్లు నిబంధనలను అతిక్రమించకుండా కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
- వాహనాల భద్రతకు సంబంధించి సిఐఆర్‌టి మార్గదర్శకాలను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అమలు చేయాలి.
- ఎమర్జెన్సీ సమయాల్లో అడ్డంకిగా మారే అవకాశం ఉన్న బస్సులోపలి ఏర్పాట్లను తొలగించాలి. అవసరమైన మేరకు బస్సులను రికాల్ చేసి మార్పులు చేసేలా మార్గదర్శకాలు జారీ చేయాలి.
- మోటార్ వాహన చట్టం,ఎఐఎస్ ప్రమాణాల ఉల్లంఘనలకు బస్సు తయారీదారులతో పాటు అధికారులు కూడా బాధ్యులు అయ్యేలా చర్యలు తీసుకోవాలి.
- రోడ్డు ప్రమాద ఘటనల్లో బాధితులకు సహాయం, పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి.

రేపటి నుంచి శీతాకాల సభాసమరం

- పార్లమెంటు ముందుకు పది బిల్లులు
- ప్రయివేటుకు పౌర 'అణు' ఇంధనం
- ఛండీగఢ్ బిల్లుపై వెనక్కి తగ్గిన కేంద్రం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబరు 1వ తేదీ సోమవారం నాడు ప్రారంభం కానున్నాయి. 19వ తేదీ వరకు కొనసాగనున్న ఈ సమావేశాల్లో పది బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాబితాను సిద్ధం చేసింది. సమావేశాల ప్రారంభోత్సవానికి ముందు ఆనవాయితీగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు.

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. ఈ శీతాకాల సమావేశాల్లో కీలకమైన పౌర అణు ఇంధన రంగాన్ని ప్రయివేటు రంగ సంస్థలకు కట్టబెట్టేందుకు ఉద్దేశించిన 'ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా పది కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతామని తొలుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే పంజాబ్‌లోని అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ప్రతిపక్ష కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి) పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించడంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఇందుకు సంబంధించిన బిల్లును జాబితా నుంచి ఉపసంహరించుకుంది. ఆ బిల్లును ప్రవేశపెట్టే ఆలోచన ఏదీ లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు.

కాగా... గతంలో శీతాకాల సమావేశాలు సాధారంగా నవంబర్ మూడో వారంలో మొదలై, క్రిస్మస్ (డిసెంబర్ 25)కు ముందు ముగిసేవి. గతేడాది సైతం నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20కి ముగిశాయి.

లేబర్ కోడ్‌లు, ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాల ఐక్యగళం

కార్మికుల హక్కులను కాలరాస్తూ అమల్లోకి తీసుకొచ్చిన కేంద్ర కార్మిక కోడ్‌లకు వ్యతిరేకంగానూ, పేదలు, అణగారిన తరగతులు, మైనార్టీలకు ఓటు హక్కు నిరాకరించేలా ప్రస్తుతం చేపట్టిన లోపభూయిష్ట ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు నిరసనగానూ ప్రతిపక్షాలన్నీ ముక్తకరంతో పార్లమెంటులో నినదించే అవకాశం ఉంది. ఎస్ఐఆర్ లోపభూయిష్టంగా ఉండటంతో పాటు ఈ ప్రక్రియకు నిర్దిష్ట గడువుతో లక్ష్యాలను నిర్దేశిస్తుండటంతో పశ్చిమ బెంగాల్; గుజరాత్ తదితర రాష్ట్రాల్లో పనిభారంతో, ఒత్తిళ్లతో మానసిక వేదనకు గురై ఇప్పటికే సుమారు 50 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్‌తో పాటు వివిధ రాష్ట్రాల్లో ఓట్ల చోరీ అంశం, అదానీ అక్రమాలు, ఢిల్లీలో వాయు కాలుష్యం తదితర అంశాలపై ప్రతిపక్షాలు గళమెత్తనున్నాయి. కార్మిక, కర్షక సమస్యలతో పాటు, దేశంలో ఉగ్రవాద దాడులు పెరిపోతుండటం, ఎర్రకోట వద్ద దాడి, నిత్యావసరాల ధరల పెరుగుదల వంటి అంశాలపైనా ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిలదీయనున్నాయి.

సభ ముందుకు రానున్న బిల్లులు ఇవే..

- అణు ఇంధన బిల్లు-2025
- సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025
- జాతీయ రహదారుల (సవరణ) బిల్లు
- అర్బిట్రేషన్, కన్సిలియేషన్ (సవరణ) బిల్లు
- ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు
- ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు,
- కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు
- హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025
- మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025
- జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం.VI (ఎ)

Ref: B1/136/2025 ది.29-11-2025

(2013, భూసేకరణ, పునరావాసం, పున: హక్కు పొందే నష్టపరిహారం నిష్పాక్షిక స్థాపనలలో పారదర్శకత చట్టం నందలి సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్(1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం, దర్భగూడెం గ్రామం నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద చింతూరు మండలం, ఉలుమూరు గ్రామంలోని గిరిజన రైతుల నుండి సేకరించిన భూమికి బదులుగా పునరావాస, పున:స్థాపనల క్రింద వారికి భూమిని కేటాయించు నిమిత్తము భూమి అవసరమైనట్లు శ్రీ ప్రాజెక్టు ఆఫీసర్ మరియు ఆర్అండ్ఆర్ ఆఫీసర్, చింతూరు యూనిట్, చింతూరు, సీతారామరాజు అల్లూరి భావించినందున, వారు జిల్లా 2013, భూసేకరణ, పునరావాసం, పున: నష్టపరిహారం నిష్పాక్షిక స్థాపనలలో హక్కు పొందే పారదర్శకత చట్టం నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనల ననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందుమూలముగా నోటీసు జారీ చేయబడినది.

(ఇఐఏ) మదింపు పర్యావరణ ప్రభావం సంబంధించి ప్రాజెక్టుకు ఇరిగేషన్ పోలవరం క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం. 1-2005/74/12011-జె, ఎ1, తేది. 25-10-2005 ప్రకారం జారీ చేయబడినది. (1) 43 విభాగం చట్టంలోని క్రింద ప్రభావిత కుటుంబాలకు పునరావాసం మరియు పున:స్థాపన కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ది. 10-05-2020వ తేదీన జారీచేసిన జి.42.నెం.యస్.యం.ఓ. ప్రకారం ప్రాజెక్టు నిర్వాహకులు నియమించబడినారు. ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, చింతూరు యూనిట్-1, చింతూరు వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము యిచ్చియున్నారు.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / స్పెషల్ డిప్యూటీ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, చింతూరు యూనిట్-1, చింతూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది. పై చట్టంలో సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60(అరువది) దినములలోగా కలక్టరు/ ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: ఏలూరు మండలం: జీలుగుమిల్లి గ్రామం: స్వర్ణవారిగూడెం

షెడ్యూల్

జిల్లా:ఏలూరు మండలం : జీలుగుమిల్లి గ్రామం : స్వర్ణవారిగూడెం

వరుస సం	సర్వే నంబరు	భూమి తరగతి	మొత్తం విస్తీర్ణం	భూసేకరణ విస్తీర్ణం	రైతు పేరు(తండ్రి/భర్త పేరు)	హద్దులు: తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	చెట్లు, నిర్మాణాలు మొదలైనవి ఏవైనా ఉంటే వాటి వివరాలు.
1	2	3	4	5	6	7	8	9	10	11
1	7/3	జి.డి	2.4	2.4	బిక్కిన సత్యనారాయణ తండ్రి పుల్లయ్య	బిక్కిన రాంబాబు	బిక్కిన రామకృష్ణ	బిక్కిన భార్గవ కృష్ణ	పోరురి వెంకటరావు	పామాయిల్ తోట,టేకు-4,తాడి-8, వేప-2,డ్రిప్
2	56/1	జి.డి	4.322	4.322		ఆర్ & ఆర్	ఆర్ & ఆర్	చిన్నం నాగేశ్వరరావు	ఆర్ & ఆర్	పామాయిల్తోట, డ్రిప్, కొబ్బరి-10,సపోటా-2, మామిడి-4,బోర్-1, మోటార్-1,షెడ్డు-1
3	200/1	జి.డి	3.349	3.349	బిక్కిన సత్యవతి భర్త పుల్లయ్య	కోడూరి సత్యనారాయణ	బిక్కిన చిన్న సత్యవతి	బిక్కిన వీర్రాజు	చెరువు	పామాయిల్ తోట, అరటితోట,బోర్-1, మోటార్-1,డ్రిప్
4	200/2	జి.డి	2.09	2.09	బిక్కిన చిన్న సత్యవతి భర్త కృష్ణ రావు	బిక్కిన పెద్ద సత్యవతి	ఆర్ & ఆర్	బిక్కిన వీర్రాజు	మధ్యాహ్నపు దుర్గారావు	వరి తోట, బోర్-1, మోటార్-1
5	59/1B	జి.డి	0.622	0.622	బిక్కిన సత్యనారాయణ తండ్రి కృష్ణ రావు	దొంతు సీతారాముడు	పోతుల సుబ్బలక్ష్మి	పుంత	అన్నవరెడ్డి వీర్రాజు	వరి తోట
6	7/4	జి.డి	1.56	1.56	బిక్కిన రాంబాబుతండ్రి పుల్లయ్య	నూప వెంకటేశ్వరరావు	బిక్కిన సత్యనారాయణ	బిక్కిన రామకృష్ణ	పోరురి వెంకటరావు	పామాయిల్ తోట, డ్రిప్, కొబ్బరి-20, మామిడి-1,బోర్-1, మోటార్-1
7	6/3	జి.డి	3.315	3.315		నూప వెంకటేశ్వరరావు	బిక్కిన సత్యనారాయణ	బిక్కిన రామకృష్ణ	పోరురి వెంకటరావు	
8	7/1	జి.డి	2	2	బిక్కిన వెంకట రావు తండ్రి పుల్లయ్య	బిక్కిన భార్గవ కృష్ణ	పుంత	పండ లక్ష్మణుడు	రామకృష్ణ	పామాయిల్ తోట, డ్రిప్, కొబ్బరి-10, టేకు-20,వేప-10, బోర్-1,మోటార్-1, కరెంటు లైన్ Hp
9	6/1	జి.డి	3.018	3.018		బిక్కిన భార్గవ కృష్ణ	పుంత	పండ లక్ష్మణుడు	రామకృష్ణ	
10	59/1B	జి.డి	0.759	0.759		బిక్కిన సత్యనారాయణ	పుంత	కాలువ	అన్నవరెడ్డి వీర్రాజు	జీడిమామిడి తోట
11	6/2B	జి.డి	2.449	2.449	బిక్కిన భార్గవ కృష్ణ తండ్రి శివాజీ	గుజ్జు వెంకటరావు	బిక్కిన సత్యనారాయట	బిక్కిన రాంబాబు	బిక్కిన వెంకటరావు	పామాయిల్ తోట , డ్రిప్,కొబ్బరి-8, టేకు-2,వేప-2, తాడి-4
12	7/2	జి.డి	2	2	బిక్కిన రామకృష్ణ తండ్రి శివాజీ	బిక్కిన వెంకటరావు	బిక్కిన సత్యనారాయణ	బిక్కిన వెంకటరావు	ఆర్ & ఆర్ ల్యాండ్	పామాయిల్ తోట, డ్రిప్, కొబ్బరి-10, వేప-2,బోర్-1, మోటార్-1
13	6/2A	జి.డి	0.45	0.45		బిక్కిన వెంకటరావు	బిక్కిన సత్యనారాయణ	బిక్కిన వెంకటరావు	ఆర్ & ఆర్ ల్యాండ్	
14	31/1	జి.డి	0.803	0.803	నల్లగోపు నాగమణి భర్త సత్యనారాయణ	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ కాలనీ	ఆర్ & ఆర్ ల్యాండ్	వరి తోట , తాడి-1, వేప-2
15	170/1B	జి.డి	0.151	0.151	నల్లనటి మధుబాబు తండ్రి వెంకటేశ్వర రావు	గూడవల్లి వెంకన్న	ఆర్ & ఆర్ ల్యాండ్	కాలువ	చిన్నం నాగేశ్వరరావు	వరి తోట,బోర్-1
16	170/2B	జి.డి	0.057	0.057						
17	134/3	జి.డి	0.762	0.762	తొమ్మిదేళ్ళ శ్రీనివాసరావు తండ్రి వెంకన్న	దొంతు ఆదిలక్ష్మి	జల్లేరు కాలువ	ఆర్ & ఆర్ ల్యాండ్	తొమ్మిదేళ్ళ చిన్న సత్యనారాయణ	కొబ్బరి-30,టేకు-1, సెమలి-1,తాడి-2
18	141/1	జి.డి	0.407	0.407		ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్		వరి తోట,తాడి-15
19	134/3	జి.డి	1.263	1.263	తొమ్మిదేళ్ళ చిన్న సత్యనారాయణ తండ్రి వెంకన్న	దొంతు ఆదిలక్ష్మి	జల్లేరు కాలువ	తొమ్మిదేళ్ళ శ్రీనివాసరావు	జల్లేరు కాలువ	కొబ్బరి తోట, జామాయిల్-4, గానుగ-4, టేకు-1, పసి చెట్టు-4
20	141/1	జి.డి	0.407	0.407		దొంతు ఆదిలక్ష్మి	జల్లేరు కాలువ	తొమ్మిదేళ్ళ శ్రీనివాసరావు	జల్లేరు కాలువ	తాడి-40,వేప-1, సెమలి-2,వుడుగ-1, రేగు-1
21	84/1, 84/2B,3/4C	జి.డి	6.573	6.573	పిన్నామని రమేశ్ తండ్రి వెంకటేశ్వరరావు	పాములవారిగూడెం గ్రామం	పిన్నామని శ్రీను	రోడ్డు	బిక్కిన వెంకటేశ్వరరావు	పామాయిల్ తోట, టేకు-25,తాడి-6, వేప-2, చింత-1, కొబ్బరి-8,చీమ చింత-3,బోర్-1, మోటర్-1,ట్రాన్స్ ఫార్మర్ -1,షెడ్డు-2, బారన్-2,డ్రిప్, హౌస్-2
22	87/3	జి.డి	0.038	0.038		పాములవారిగూడెం గ్రామం	పిన్నామని శ్రీను	రోడ్డు	బిక్కిన వెంకటేశ్వరరావు	
23	44/5	జి.డి	3.257	3.257	బిక్కిన రమేశ్ తండ్రి అప్పారావు	బిక్కిన ప్రసాద్	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	పుంత	పామాయిల్ తోట, మామిడి-3, కొబ్బరి-10, నుయ్యి-1,బోర్-1, మోటార్-1
24	47/1B	జి.డి	0.026	0.026			ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్		
25	59/1B	జి.డి	1.16	1.16	పోతుల సుబ్బలక్ష్మి భర్త రంగారావు	చిన్నం రత్నం	రోడ్డు	దొంతు రమేశ్	గూడవల్లి చౌదరి	వరి తోట, తాడి-10
26	35/1B	జి.డి	0.36	0.36	పసుపులేటివెంకట లక్ష్మి నరసమ్మ భర్త సత్యనారాయణ	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	తాడి-10,మామిడి-1
27	139/2B	జి.డి	0.69	0.69		ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	జల్లేరు కాలువ	పంట కాలువ	ఖాళీ స్థలం
28	30/2A,2B	జి.డి	0.20	0.20		ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	వరి తోట
29	34/1B,2B	జి.డి	0.25	0.25		ఆర్ & ఆర్ ల్యాండ్	కందుల జల్లయ్య	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	ఖాళీ స్థలం
30	30/2C	జి.డి	2.52	2.52		ఆర్ & ఆర్ ల్యాండ్	పంట కాలువ	పంట కాలువ	వాసిరెడ్డి వెంకటేశ్వరరావు	వరి తోట, బోర్-1, మోటార్-1
31	141/5	జి.డి	0.74	0.74		ఆర్ & ఆర్ ల్యాండ్	పంట కాలువ	జల్లేరు కాలువ	పంట కాలువ	ఖాళీ స్థలం
32	134/2	జి.డి	0.52	0.52	దొంతు అది లక్ష్మి భర్త దుర్గారావు	తొమ్మిదేళ్ళ శ్రీనివాసరావు	కాలువ	ఆర్ & ఆర్ ల్యాండ్	తొమ్మిదేళ్ళ చిన్న సత్యనారాయణ	వరి తోట, టేకు-2, కొబ్బరి-72,సెమలి-1
33	64/2	జి.డి	1.076	1.076	తోర్లపాటి నరసయ్య తండ్రి వెంకన్న	పుల్ల సుబ్బలక్ష్మి	గంపల శ్రీను	కాలువ	గుజ్జు నరసింహారావు	వరి తోట
34	200/3	జి.డి	1.094	1.094	చీదరాల సత్యనారాయణ తండ్రి సుబ్బారావు	కోడూరి జగన్నాధం	ఆర్ & ఆర్ ల్యాండ్	బిక్కిన సత్యవతి	చెరువు గట్టు	వరి తోట
35	29/1A	జి.డి	0.98	0.98	పారేపల్లి శేషకుమారి భర్త రాంబాబు	మాధవరపు దుర్గారావు	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	పుంత	వేప-5,సీత ఫలం -20, తాడి-6,టేకు-6
36	28/1	జి.డి	2.942	2.942	బండి సత్యవతి భర్త రామారావు	ఆర్ & ఆర్ ల్యాండ్	మాధవరపు దుర్గారావు	పారేపల్లి శేషకుమారి	పుంత దారి	పామాయిల్ తోట, వేప-4, తాడి-2, బోర్-1, మోటార్-1, షెడ్-1
37	93/1C	జి.డి	2.006	2.006	పారేపల్లి సత్యవతి భర్త వెంకటరావు	తొమ్మిదేళ్ళ కృష్ణ కుమారి	మందపాటి నాగరత్నం	కాలువ	సరియం నాగమ్మ	వరి తోట
38	93/1A	జి.డి	1.44	1.44	తొమ్మిదేళ్ళ కృష్ణ కుమారి భర్త వెంకటచలం	గుజ్జి లక్ష్మి	పారేపల్లి సత్యవతి	కాలువ	సరియం నాగమ్మ	వరి తోట
39	93/1B	జి.డి	1.04	1.04	మందపాటి నాగరత్నం భర్త రామారావు	పారేపల్లి సత్యవతి	రోడ్డు	కాలువ	సరియం నాగమ్మ	వరి తోట
40	120/C	జి.డి	0.69	0.69	యంత్రప్రగడ వీర్రాజు తండ్రి నారాయణ	సరియం నాగమ్మ	నట్టే నాగరాజు	బిక్కిన వీర్రాజు	కాలువ	వరి తోట
41	120/1A	జి.డి	0.246	0.246		సరియం నాగమ్మ	నట్టే నాగరాజు	బిక్కిన వీర్రాజు	కాలువ	
42	120/2H2	జి.డి	0.11	0.11		సరియం నాగమ్మ	నట్టే నాగరాజు	బిక్కిన వీర్రాజు	కాలువ	
43	29/1A	జి.డి	1.497	1.497	కండెల్లి రామయ్య తండ్రి బజారి	నల్లగోపు ధనలక్ష్మి	గుడుపు గంగమ్మ	ఆర్ & ఆర్ ల్యాండ్	పుంత	ఖాళీ స్థలం
44	29/2C	జి.డి	0.985	0.985	వాసిరెడ్డి వెంకటేశ్వరరావు తండ్రి వెంకటస్వామి	గుడుపు గంగమ్మ	నసిపల్లి విజయ	ఆర్ & ఆర్ ల్యాండ్	పుంత	ఖాళీ స్థలం
45	67/2F1,66//2B	జి.డి	0.95	0.95	దొంతు భాస్కర రావుతండ్రి ధర్మరాజు	చిన్నం నాగేశ్వరరావు	దొంతు రమేశ్	కాలువ	దొంతు సీతారాముడు	వరి తోట
46	173/1	జి.డి	1.484	1.484	దార రమేశ్ తండ్రి శ్రీనివాసర రావు	దార లక్ష్మి	కోడూరి జగన్నాధం	దార చంద్రశేఖర్	ఆర్ & ఆర్ ల్యాండ్	తాడి-15,జామ-1
47	171/6,7	జి.డి	0.4	0.4		ఆర్ & ఆర్ ల్యాండ్	దార చంద్రశేఖర్	దార శ్రీనివాసరావు	కోరుకొండ శ్రీనివాసరావు	వేప-1,తాడి-3
48	173/2A	జి.డి	0.993	0.993	దార చంద్ర శేఖర్ తండ్రి రామకృష్ణ	దార రమేశ్ కుమార్	కోడూరి జగన్నాధం	కోడూరి జగన్నాధం	కోడూరి జగన్నాధం	తాడి-15, కుంకుడు-1, జువ్వు చెట్టు-1, నుయ్యి-1, మోటార్-1, బోర్-1, ట్రాన్స్ఫార్-1
49	171/4	జి.డి	2.24	2.24	దార రంగారావు తండ్రి రామయ్య	చిన్నం పెద్ద నాగేశ్వర రావు	కోరుకొండ శ్రీనివాసరావు	సింగలదేవి వీరన్న	చిన్నం పెద్ద నాగేశ్వర రావు	పామాయిల్ తోట, చింనదుగ-7, కుంకుడు-6,వేప-5, టేకు-3,కొబ్బరి-5, తాడి-15,నుయ్యి-1, బోర్-2,షెడ్డు-1, మోటార్-1, ట్రాన్స్ఫార్-1
50	170/1	జి.డి	0.1	0.1		చిన్నం పెద్ద నాగేశ్వరరావు	కోరుకొండ శ్రీనివాసరావు	చిన్నం పెద్ద నాగేశ్వరరావు	చిన్నం సత్యనారాయణ	
51	171/1	జి.డి	0.17	0.17		చిన్నం పెద్ద నాగేశ్వరరావు	కోరుకొండ శ్రీనివాసరావు	చిన్నం పెద్ద నాగేశ్వరరావు	చిన్నం సత్యనారాయణ	
52	120/1B	జి.డి	0.39	0.39	బొమ్మసాయి దుర్గారావుతండ్రి సాంబయ్య	నూప వెంకటమ్మ	నట్టే లక్ష్మి	కాలువ	ఆర్ & ఆర్ ల్యాండ్	వరి తోట
53	168/2B	జి.డి	0.62	0.62	చిన్నం సత్యనారాయణ తండ్రి లక్ష్మయ్య	ఆర్ & ఆర్ ల్యాండ్	చిన్నం పెద్ద నాగేశ్వరరావు	చిన్నం సత్యనారాయణ	నూతి సత్యనారాయణ	తాడి-6,కుంకుడు-1,వేప-1
54	166/2B,67/1A	జి.డి	3.604	3.604		ఆర్ & ఆర్ ల్యాండ్	చిన్నం పెద్ద నాగేశ్వరరావు	చిన్నం సత్యనారాయణ	నూతి సత్యనారాయణ	బోర్-1,మోటార్-1,తాడి-30,కుంకుడు-1,చింనదుగ-2,వేప-3
55	166/2B	జి.డి	0.202	0.202		తొమ్మిదేళ్ళ శ్రీనివాసరావు	చిన్నం పెద్ద నాగేశ్వరరావు	పుంత దారి	చిన్నం గోపాలరావు	బరన్-1,వేప-2,రేకులపందిరి-1,తాడి-25
56	155	జి.డి	1.96	1.96	యర్రమల్ల వేంకటేశు	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	భుక్య లక్ష్మయ్య	గూడవల్లి రామకృష్ణ	తాడి-18
57	157/3	జి.డి	2.024	2.024	గూడవల్లి శ్రీనివాసరావు తండ్రి భాస్కర రావు	గూడవల్లి శ్రీనివాసరావు	పుంత	గూడవల్లి శ్రీనివాసరావు	గూడవల్లి రామకృష్ణ	పామాయిల్ తోట , మామిడి-1,కొబ్బరి-21,బరన్-4,అరటి-20,షెడ్-3,బోర్-1,రావిచెట్టు-1
58	157/3	జి.డి	1.776	1.776		గూడవల్లి శ్రీనివాసరావు	పుంత	గూడవల్లి శ్రీనివాసరావు	గూడవల్లి రామకృష్ణ	
59	171/4	జి.డి	0.649	0.649	కోరుకొండ శ్రీనివాసరావు తండ్రి సుబ్బారావు	ఆర్ & ఆర్ ల్యాండ్	దార రంగారావు	ఆర్ & ఆర్ ల్యాండ్	కోరుకొండ దుర్గారావు	పామాయిల్ తోట,బోర్-1,పైప్ లైన్
60	171/4	జి.డి	1.175	1.175		ఆర్ & ఆర్ ల్యాండ్	దార రంగారావు	ఆర్ & ఆర్ ల్యాండ్	కోరుకొండ దుర్గారావు	
61	168/2C	జి.డి	0.741	0.741	కోరుకొండ దుర్గమ్మ భర్త సుబ్బారావు	చిన్నం పెద్ద నాగేశ్వర రావు	చిన్నం పెద్ద నాగేశ్వర రావు	కోరుకొండ శ్రీనివాసరావు	చిన్నం అనంతలక్ష్మి	పామాయిల్ తోట, పైప్ లైన్ , వేప-2
62	47/2	జి.డి	0.3	0.3	కొటారి వీర రాఘువులు తండ్రి సుబ్బారావు	ఉండవల్లి పద్మ	ఆర్ & ఆర్ ల్యాండ్	రోడ్డు	ఆర్ & ఆర్ ల్యాండ్	వేప-1
63	67/2D	జి.డి	0.903	0.903	చిన్నం రత్నం తండ్రి అప్పారావు	పోతుల సుబ్బలక్ష్మి	చెరువు	చెరువు	బిక్కిన నాగమణి	బోర్-1,మోటార్-1, వేప-2,తాడి-10
64	59/2B1	జి.డి	0.985	0.985						
65	163/3	జి.డి	0.929	0.929	గూడవల్లి చౌదరయ్య తండ్రి చంద్రయ్య	బొమ్మసాని దుర్గారావు	చిన్నం ముసలయ్య	ఆర్ & ఆర్ ల్యాండ్	ఆర్ & ఆర్ ల్యాండ్	టేకు-4,తాడి-15, ఈత-3,చీమ చింత-4,వేప-2
66	22/2A	జి.డి	0.4	0.4	బిక్కిన సత్యనారాయణ తండ్రి శ్రీరాములు	బిక్కిన నారాయణ	ఆర్ & ఆర్ ల్యాండ్	పుంత	ట్యాంక్	పామాయిల్ తోట,మోటార్-3, షెడ్-2, డ్రిప్, తాడి-20
67	25/1	జి.డి	8.13	8.13						
68	22/2A	జి.డి	0.09	0.09						
69	22/2B	జి.డి	2.332	2.332	బిక్కిన నారాయణ తండ్రి శ్రీరాములు	బిక్కిన వీర్రాజు	బిక్కిన సత్యనారాయణ	బిక్కిన వీర్రాజు	ఆర్ & ఆర్ ల్యాండ్	పామాయిల్ తోట, మోటార్ ,షెడ్, డ్రిప్,మర్రిచెట్టు-1, వేప-6,తాడి-10
70	21-2B	జి.డి	2.5	2.5	బిక్కిన వీర్రాజుతండ్రి శ్రీరాములు	ఆర్ & ఆర్ ల్యాండ్	బిక్కిన సత్యనారాయణ	పుంత	బిక్కిన నారాయణ	పామాయిల్ తోట,మోటార్-1,డ్రిప్, సెమలి చెట్టు-1,తాడి-10
71	42/2B2	జి.డి	2.087	2.087	సుంకర సత్యవతి భర్త రాధకృష్ణ	జుజ్జవరపు వెంకట లక్ష్మి	బిక్కిన నాగమణి	ఆర్ & ఆర్ ల్యాండ్	రోడ్డు	పొగాకు తోట,బోర్-1, కొబ్బరి-7,జామ-2, సపోటా-1,మునగ-1, బిల్డింగ్-1,షెడ్-1, కులాయి-1
			100.8	100.8						

సం/- డి.చంద్రశేఖర్
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, చింతూరు యూనిట్-1, చింతూరు

సం/- యస్.సరళావందనం, భూసేకరణాధికారి మరియు
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

బెంగాల్‌లోని కూచ్‌బీహార్‌లో నిర్వహించిన ర్యాలీలో సలీం తదితరులు

ప్రజల మధ్య చిచ్చుకు కుట్ర

- బిజెపి, తృణమూల్ కాంగ్రెస్ మతతత్వ కుట్రలు
- సిపిఎం పశ్చిమబెంగాల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం ఆందోళన
- లౌకిక, ప్రజాస్వామ్య వామపక్ష శక్తుల ఐక్యతతో పోరాటం

కొల్‌కతా : ప్రజల్ని విభజించటానికి బిజెపి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు మతతత్వ కుట్రలకు పాల్పడుతున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పశ్చిమబెంగాల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం అన్నారు. ఫాసిజం ధోరణలకు వ్యతిరేకంగా పోరాటాన్ని బలోపేతం చేయడానికి లౌకిక, ప్రజాస్వామ్య వామపక్ష శక్తులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను ఆయన కోరారు. 'బెంగాల్ బచావో' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారోద్యమంలో భాగంగా శనివారం కూచ్ బెహార్ జిల్లాలోని తూఫాన్‌గంజ్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సలీం మాట్లాడుతూ.. 1980, 1990లలో మతతత్వం పెరిగిన సమయంలో 'న హిందూ రాష్ట్ర, న ఖలిస్తాన్. ఏక్ రహేగా హిందూస్తాన్" అనే నినాదంతో, వామపక్షాలు ప్రతిఘటించాయని గుర్తు చేసుకున్నారు. అప్పటినుంచి ఎలాంటి అరమరికలు లేకుండా మనమందరం ఐక్యంగా ఉన్నామని ఆయన అన్నారు. వివిధ మతాలకు చెందిన ప్రజలు ఐక్యంగానే జీవిస్తున్నా...ఎన్నికలు సమీపిస్తున్నప్పుడు కొన్ని పార్టీల నేతలు మత విద్వేషాన్ని రెచ్చగొట్టి లాభపడేందుకు కుట్ర పన్నుతుంటారని విమర్శించారు. అలాంటి నేతలు పశ్చిమ బెంగాల్, భారతదేశం యొక్క నైతికత , బహుళ సంప్రదాయాలకు వ్యతిరేకులు అని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్-బిజెపి ప్రవేశానికి ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ వీలు కల్పించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మతతత్వ శక్తులకు మార్గం సుగమం చేయడంలో ఆమె పాత్ర గురించి గతంలోనే మార్క్సిస్టు యోధ, మాజీ ముఖ్యమంత్రి జ్యోతి బసు హెచ్చరించారని సలీం గుర్తు చేశారు. వామపక్షాలు అధికారంలో ఉండగా ప్రతిపక్షంలో మమత బెనర్జీ ఉన్నప్పుడు ఆమెను ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు 'దుర్గాదేవి'గా అభివర్ణించిన విషయాన్ని గుర్తు చేసి..మతతత్వ శక్తుల పట్ల జాగురతతో వ్యవహరించాల్సిందిగా బసు హెచ్చరించేవారని ఆయన అన్నారు. బంగ్లాదేశ్ , మయన్మార్ నుంచి చొరబాట్లపై బిజెపి, దాని అనుకూల మీడియా తప్పుడు కథనాలను వ్యాప్తి చేస్తున్నాయని సలీం విమర్శించారు.

బెంగళూరులో అల్పాహార విందులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్

అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం

- ఇక గందరగోళం ఉండదు
- అల్పాహార విందు అనంతరం సిద్ధరామయ్య, డికె శివకుమార్

బెంగళూరు : కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవిపై కాంగ్రెస్ రాష్ట్ర అధినాయకత్వంలో కొంతకాలంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో శనివారం నాడు కీలక పరిణామం చోటుచేసుకున్నది. కాంగ్రెస్ అధిష్టానం నుంచి కెసి వేణుగోపాల్ సూచన మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ శనివారం ప్రతిపక్షంగా సమావేశమయ్యారు. ఇరువురు నేతలు కలిసి అల్పాహారం స్వీకరించారు. సిద్ధరామయ్య నివాసంలో జరిగిన ఈ అల్పాహార భేటీతో తమ మధ్య సంబంధాలు బాగానే ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేశారు. అనంతరం ఇరువురు కలిసి మీడియాతో మాట్లాడారు. అధిష్టానం తీసుకునే నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. అప్పటి వరకు ఈ విషయంలో ఎలాంటి గందరగోళానికి తావుండదని, ఇక ముందులాగే రాబోయే రోజుల్లోనూ కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.

బిజెపి-జెడిఎస్ దుష్ప్రచారం

కాంగ్రెస్ నాయకత్వంలో ఏదో జరిగిపోతోందన్నట్లుగా బిజెపి, జెడిఎస్ దుష్ప్రచారం చేస్తున్నాయని సిద్ధరామయ్య పేర్కొన్నారు. తనకు, డికె శివకుమార్‌కు మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని తెలిపారు. కెసి వేణుగోపాల్ సూచన మేరకు జరిగిన అల్పాహార భేటీ కేవలం గందరగోళానికి తెర దించడానికి మాత్రమే జరిగిందని, ఇందులో ఏ విషయంపైనా చర్చించలేదని ఆయన చెప్పారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

వేచివుండడానికి సిద్ధమే : శివకుమార్

నాయకత్వం విషయంలో అధిష్టానమే నిర్ణయమే శిరోధార్యమని శివకుమార్ పునరుద్ఘాటించారు. ఇంతకాలం తనను పార్టీ పెద్దలు వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని, అయితే ఇంకొంతకాలం కూడా వేచి ఉండడానికి తాను సిద్ధమేనని తెలిపారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు.

వెనిజులా గగనతలం మూసివేత

- ట్రంప్ ఆదేశం
- ప్రభుత్వాన్ని మార్చేందుకు అమెరికా కుట్రలు
- ఖండించిన క్యూబా

వాషింగ్టన్ : కరేబియన్ సముద్రతీరంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో వెనిజులా దాని చుట్టుపక్కల గగనతలాన్ని పూర్తిగా మూసివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించారు. విమానయాన సంస్థలు, మాదకద్రవ్యాలు, మానవ అక్రమ రవాణాదారులు ఈ ప్రాంతానికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ట్రంప్ సోషల్ మీడియాలో " అన్ని విమానయాన సంస్థలు, పైలెట్లు, మాదకద్రవ్యాల డీలర్లు , మానవ అక్రమ రవాణాదారులకు, వెనిజులా పైన, చుట్టుపక్కల ఉన్న వైమానిక స్థలాన్ని దాని మొత్తం నిషేధం పరిధిలోకి తీసుకురావాలి " అని ఆయన తన ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. ఈ ప్రకటనతో ఆదారిలోని విమానాలన్నీ రద్దు అయ్యాయి. వెనిజులా గగనతలం అంతా ఖాళీగా మారిపోయింది. గత వారం యూఎస్ ఏవియేషన్ రెగ్యులేటర్ వెనిజులా గగనతలంలో భద్రతా పరిస్థితులు మరింత దిగజారాయని దేశంలో సైనిక కార్యకలాపాలు పెరిగాయని ఇది ప్రమాదకర పరిస్థితి అని ప్రధాన విమానయాన సంస్థలను హెచ్చరించింది. వెనిజులాలోని చమురు నిక్షేపాలపై కన్నేసిన అమెరికా అక్కడి వామపక్ష ప్రభుత్వాన్ని కూలదోయడానికి అనేక కుట్రలు చేస్తుంది. ఇటీవలే సిఐఎ కార్యకలాపాలకు అనుమతించింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పేరుతో దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 80 మందికి పైగా మృతి చెందారు. అయితే వారంతా అమాయక మత్స్యకారులని వెనిజులా ప్రకటించింది. తమ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి సిద్ధమని మదురో ప్రభుత్వం ప్రకటించింది. 2003లో ఇరాక్‌పై యుద్ధానికి ముందు ఇలానే గగనతలాన్ని అమెరికా మూసివేయడం గమనార్హం..

మద్దతుగా నిలిచిన క్యూబా..

వెనిజులాలో వామపక్ష ప్రభుత్వాన్ని కూలదోసేందుకు అమెరికా ప్రయత్నిస్తుందని, ట్రంప్ ప్రకటన ద్వారా వెనిజులా ప్రజలపై మానసికంగా యుద్ధం చేస్తున్నారని క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రోడ్రిగ్జ్ విమర్శించారు. కరేబియన్ సముద్ర తీరంలో అమెరికా సైనిక జోక్యాన్ని సహించమని హెచ్చరించారు. అయితే ఈ ప్రకటనతో ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయని, అమెరికా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోందని పలువురు భావిస్తున్నారు.

జీవన సౌరభం

ఇతరులకు అర్థమయ్యేటట్లు చెప్పలేకపోవడమంటే ఆ విషయం నీకే సరిగ్గా అర్థం కాలేదన్నమాట.

మీకోసం

తరచూ తుమ్ములు, జలుబు, దురదలు వస్తుంటే ఆహారంలో అల్లం, పసుపు, జీలకర్ర ఎక్కువగా తీసుకోవాలి.

కథ చెప్పడానికి వెళ్ళాను!

హలో ఫ్రెండ్స్,

నా పేరు కార్తిక్. నేను 5వ తరగతి చదువుతున్నాను. మా అరవింద పాఠశాలలో లైబ్రరీ వీక్ మొదలైంది. దీనిలో మా తరగతి వాళ్లందరికీ కథల పోటీలను పెట్టారు. రెండు రోజుల ముందుగానే మాకు పోటీ గురించి చెప్పారు. నా స్నేహితులు అందరూ చాలామంచి కథలు చెప్పారు. దానిలో నాకు తెలియని కథలు చాలా వున్నాయి. కానీ ఎక్కువ కథలు ఇంగ్లీష్ లోనే చెప్పారు. తెలుగులో తక్కువ మంది చెప్పారు. మా స్నేహితుడు ఒకడు తమిళంలో చెప్పాడు. నిజం చెప్పాలంటే నాకు అసలు ఏమి అర్థం కాలేదు. నేను కూడా ఒక కథను చెప్పాను. అది బహుశా ఎక్కువ మందికి తెలియకపోవచ్చు. దానిని నాకు మా అమ్మ నేర్పించింది. చిన్నప్పటి నుండి నాకు కథలు వినడం, చదవడం, చెప్పడం చాలా ఇష్టం. నేను సొంతంగా కథలు రాయడానికి కూడా ప్రయత్నిస్తున్నాను.

- వై. కార్తిక్
5వ తరగతి,
అరవింద హై స్కూల్,
కుంచనపల్లి,
గుంటూరు జిల్లా .

January జాడి	J	A	R		
February భయం	F	E	A	R	
March పొట్టేలు	R	A	M		
April గాలి					
May నా యొక్క					
August వాయువు					
September కలుసుకొను					
October మంచం					
November నరం					
December తేనెటీగ					

కనుక్కోండి చూద్దాం

పిల్లలూ, ఇక్కడ కొన్ని ఇంగ్లీషు నెలల పేర్లు ఇచ్చాం. వాటి పక్కనే ఇచ్చిన తెలుగు పదాలకు సరిపోయే ఇంగ్లీషు పదాలు అందులోనే ఉన్నాయి. ఉదాహరణకు కొన్ని ఇచ్చాం.. మిగిలినవి మీరు రాయండి.

నేను గీసిన బొమ్మ

నర్సింగు నూతన సంధ్య,
6వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
మునుకుళ్ళ,
తిరువూరు మండలం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కాలుష్యంతో పెరగనున్న ఊబకాయం

గాలి కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు, గుండెపోటు, మధుమేహం, నాడీ సంబంధిత వ్యాధులు వంటి అనేక కాలుష్య కారక రుగ్మతలు సంక్రమిస్తాయని ఇప్పటివరకు అనుకున్నాం. అయితే ఇప్పుడు దీనివల్ల ఊబకాయం కూడా పెరుగుతోందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. తాజాగా లాన్సెట్ అధ్యయనం గాలి కాలుష్యం వల్ల 2050 నాటికి భారత్‌లో 45 కోట్ల మంది ఊబకాయానికి గురవుతారని హెచ్చరించింది. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తున్న నేపథ్యంలో ఈ వార్త తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ వాతావరణం దీర్ఘకాలం కొనసాగడం, చిన్నతనం నుండీ కలుషితమైన గాలికి గురికావడం పిల్లల్లో కూడా ఈ సమస్య పెరగడానికి కారణమవుతోందని నివేదికలు చెబుతున్నాయి.

లాన్సెట్ అధ్యయనం ప్రకారం దేశంలో 21 కోట్ల 80 లక్షలమంది పురుషులు, 23 కోట్ల 10 లక్షల మంది మహిళలు 2050 నాటికి ఊబకాయానికి గురవుతారని అంచనా వేసింది. ముఖ్యంగా ఈ పెరుగుదల యువతలో ఎక్కువవుతుందని చెప్పింది. అధిక బరువు లేదా ఊబకాయం పెరుగుతున్న యువకుల సంఖ్య 1990లో 40 లక్షలు ఉంటే 2021 నాటికి 1 కోటీ 68 లక్షలకి చేరింది. 2050కి 2 కోట్ల 27 లక్షలకి చేరుకుంటోందని అంచనా వేశారు. యువతుల్లో కూడా ఇదే పెరుగుదల కనిపిస్తోంది. 1990-2021 మధ్య కాలంలో ఈ సంఖ్య 33 లక్షల నుండి కోటీ 3 లక్షలకి పెరిగింది.

కౌమారంలో ఊబకాయం..

2021లో దేశంలో అత్యధికంగా అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న వారిలో కౌమారదశ వారే అధికంగా ఉన్నారు. ఈ సంఖ్య చైనా, అమెరికా ఊబకాయుల సంఖ్యని అధిగమించి అగ్రస్థానంలో ఉందని తేలింది. ఈ లెక్కల్లో ప్రపంచవ్యాప్తంగా 2050 నాటికి ఊబకాయుల సంఖ్య 380 కోట్లకి చేరుకుంటుందని అంచనాలు చెబుతున్నాయి. ఇందులో 195 కోట్ల మంది పెద్దలు ఉంటారని తేల్చారు. ఈ 'భారం'లో చైనా, భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ అత్యధిక వాటాని కలిగిఉంటాయని అంచనా వేశారు.

సాధారణంగా వేగవంతమైన జీవనశైలి, పర్యావరణ మార్పుల కారణంగా పెరుగుతున్న ఊబకాయం ఇప్పుడు కాలుష్యం వల్ల మరింత వేగంగా వృద్ధి చెందుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

దేశంలో ఊబకాయం పెరగడానికి కారకులెవరు?

పర్యావరణం, వాణిజ్యం, జీవనశైలి మార్పులు ప్రపంచవ్యాప్తంగా ఊబకాయం పెరుగుదలకి కారణమవుతోందని లాన్సెట్ అధ్యయనం పేర్కొంది. వ్యవసాయ సబ్సిడీలు, ప్రపంచవ్యాప్తంగా ఆహార సరఫరా వ్యవస్థలని మార్చాయని, కేలరీలు అధికంగా ఉంటే ఆహారాన్ని మరింత అందుబాటులోకి తెచ్చాయని నిపుణులు గుర్తించారు.

ఈ సమయంలో మన దేశంతో సహా తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లోకి బహుళజాతి ఫాస్ట్-ఫుడ్ కంపెనీలు వేగంగా విస్తరించాయి. 2009-2019 మధ్య కాలంలో మనదేశంలో అల్ట్రా ప్రాసెస్డ్ ఆహార వినియోగంలో అత్యధిక పెరుగుదల కనిపించింది. ఈ వాణిజ్య శక్తులు మానవాళి రోజువారీ అలవాట్లని తమకి అనుగుణంగా, మార్కెట్ లాభాలకి లోబడేలా మార్చివేశాయి. పైగా మన ఆహార ఎంపికలు మార్కెట్లు శాసించే స్థితికి చట్టాలు కూడా దోహదం చేశాయి. గ్రామీణ, పట్టణ సమాజాలు క్రమంగా ఈ మార్పుకు గురవుతూ వచ్చాయి.

కాలుష్యం ఇలా కారణమవుతోంది..

ఇటీవలి పెద్ద ఎత్తున అధ్యయనాలు pm(సూక్ష్మ కణ పదార్థాలతో కూడిన ఒక రకమైన వాయు కాలుష్య కారకం, ఇది ఊపిరితిత్తులలోకి లోతుగా పీల్చబడి రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తుంది)2.5, pm10 దీర్ఘకాలికంగా గురికావడం వల్ల అధిక బరువు, ఊబకాయం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పదేపదే చెబుతున్నాయి. కాలుష్య నియంత్రణ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో పురుషులు, వృద్ధుల్లో ఈ ప్రభావం ఎక్కువగా ఉందని గమనించారు.

పిల్లల్లో ఊబకాయం..

తీవ్రకాలుష్యం ఎదుర్కొంటున్న దేశరాజధాని ఢిల్లీ పాఠశాల విద్యార్థులు, పరిశుభ్రమైన గాలి వాతావరణం ఉన్న కేరళలోని కొట్టాయం, బెంగుళూరులోని మైసూరు ప్రాంత పాఠశాల విద్యార్థుల ఊబకాయంలో వ్యత్యాసం చాలా స్పష్టంగా కనిపించింది. ఢిల్లీలో దాదాపు 40 శాతం మంది పిల్లలు అధిక బరువు, ఊబకాయంతో ఉన్నారు. మిగిలిన రెండు నగరాల్లో ఈ సంఖ్య 16 శాతంగా ఉంది.

కలుషితమైన గాలి హార్మోన్ల అసమతుల్యతకి కారణమవుతుందని, ఈ కారణంగా శరీరంలో కొవ్వు నిల్వలు పెరిగి ఊబకాయానికి కారణమవుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. చిన్నతనం నుండీ కాలుష్యానికి గురికావడం వల్ల హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటోంది. జన్యు వ్యక్తీకరణలో మార్పులు చోటుచేసుకుంటాయి. ఆకలి నియంత్రణని ప్రభావితం చేస్తుంది. ఈ కారణాలు బరువు పెరిగే ప్రమాదాన్ని పెంచుతాయని తెలిపారు.

కాలుష్యం పెరగడం వల్ల పిల్లలు బహిరంగ ప్రదేశాల్లో ఆడకుండా కట్టడిచేస్తుంది. దీంతో వాళ్ల స్క్రీన్ సమయం పెరుగుతుంది. తరచూ స్నాక్స్ తినడం, వ్యాయామం తగ్గడం యుక్తవయసు వరకు అంటే దీర్ఘకాలం ఇది కొనసాగడం పిల్లల్లో, యువతలో ఊబకాయం పెరగడానికి కారణాలు.

ఊబకాయం పెరిగే కారకాల్లో ఇప్పటివరకు వాయు కాలుష్యం గుర్తించకపోవచ్చు. కానీ జీవక్రియ మార్పుల్లో ఇది కీలకమైన పాత్ర పోషిస్తుందని ఆధారాలు ఉన్నాయి.

ఊబకాయ వ్యతిరేక పోరాటం ఇప్పటివరకు వంట గది నుండి మొదలుపెట్టాలనుకున్నాం. తాజా అధ్యయనాలు మనం పీల్చే గాలి నుండి కూడా ప్రారంభించాలని హెచ్చరిస్తున్నాయి.

అధ్యయనాలన్నింటిదీ అదే మాట

వాయు కాలుష్యం పెరగడం వల్ల ఊబకాయం పెరుగుతుందని గతంలో పలు అధ్యయనాలు స్పష్టం చేశాయి.

- 2021లో స్పానిష్ పిల్లల్లో నిర్వహించిన ఒక అధ్యయనంలో వాయుకాలుష్యం, రోడ్డు ట్రాఫిక్ శబ్దం పెరుగుదల బాలల్లో ఊబకాయం పెరగడానికి ముడిపడి ఉందని వెల్లడైంది.
- మెటా ఎనాలసిస్ ఇన్ పబ్లిక్ హెల్త్(బిఎంసి)లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం వాయు కాలుష్యం కొవ్వు కణజాలంలో వాపుని ప్రభావితం చేస్తుంది.
- ఆక్సీకరణ ఒత్తిడి పెరిగి, వ్యక్తిగత ఆహార అలవాట్లు మారతాయి. దీంతో జీవక్రియ పనితీరు ప్రభావితమవుతుంది.
- మరో అధ్యయనంలో pm2.5 దీర్ఘకాలం కొనసాగడం వల్ల 'గ్లూకోజ్ జీవక్రియపై ప్రతికూల ప్రభావాన్ని' కలిగివుందని కనుగొన్నారు. ఈ స్థితి బరువు పెరగడాన్ని ప్రభావితం చేస్తుంది.
- ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్‌లో ప్రచురితమైన మరో అధ్యయనం ప్రకారం వాయు కాలుష్య కారకాలు అధిక రక్తపోటు, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు వంటి దీర్ఘకాలిక పరిస్థితుల ప్రమాదాన్ని పెంచడం ద్వారా శరీర బరువుని పరోక్షంగా ప్రభావితం చేస్తాయని తేలింది.

ట్రెండింగ్‌లో నాగదుర్గ కొత్త పాట

తెలంగాణ జానపద గాయని, నృత్యకారిణి నాగదుర్గ నుంచి తాజాగా విడుదలైన పాట 'పేరుగల్ల పెద్దిరెడ్డి' ప్రస్తుతం యూట్యూబ్‌లోనూ, సోషల్ మీడియాలోనూ బాగా ట్రెండింగ్‌లో వుంది. తెలంగాణ ఫోక్ సాంగ్స్‌తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాగదుర్గ, ఈ కొత్త పాటతో మరోసారి ప్రేక్షకులను ఆకర్షిస్తున్నారు. పేరుగల్ల పెద్దిరెడ్డి అంటూ వచ్చిన ఈ పాట తండ్రి మీద ప్రేమతో కూతురు చెబుతున్న నేపథ్యంలో ఉంది. పల్లెటూరి వాతావరణాన్ని, జానపద లయను ప్రతిబింబిస్తూ ఈ పాట ఆకట్టుకుంటుంది.

స్పిరిట్‌లో కాజోల్

టాలీవుడ్ కథానాయకుడు ప్రభాస్ నటించనున్న తాజా సినిమా స్పిరిట్. దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం ఇటీవల చిరంజీవి చేతులమీదుగా ప్రారంభమైన విషయం తెలిసిందే. కాజల్ కథానాయిక కాగా, బాలీవుడ్ నటి కాజోల్ దేవ్‌గన్ కీలకపాత్రలో నటించబోతున్నారు. ప్రభాస్ నటించిన 'రాజాసాబ్' జనవరి 9న థియేటర్లలో విడుదల కానున్న విషయం తెలిసిందే. ఆయన ఇప్పటికే కల్కి సీక్వెల్‌లోనూ, సలార్ సీక్వెల్‌లోనూ నటిస్తున్నారు. సంక్రాంతికి విడుదల కానున్న రాజాసాబ్ సినిమా ప్రచార కార్యక్రమాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. టాలీవుడ్ దర్శకుడు మారుతీ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, పోస్టర్లు సోషల్‌మీడియాలో బాగా ట్రెండింగ్‌లో ఉన్నాయి. స్పిరిట్ మూవీలో ఇప్పటికే నటీనటులను ప్రకటించిన విషయం తెలిసిందే. షూటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లుగా దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ఇటీవల ప్రకటించారు.

'రాజమౌళి వారణాసి'గా

రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు నటిస్తున్న సినిమా టైటిల్ ఇటీవలె ప్రకటించారు. అయితే ఈ టైటిల్‌ని వేరే నిర్మాణసంస్థ గతంలోనే రిజిస్టర్ చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో ఈ సినిమా టైటిల్‌లో చిత్రయూనిట్ చిన్న మార్పు చేయనున్నట్లు తెలుస్తోంది. పలు భాషల్లో విడుదల చేయనున్న ఈ సినిమాను తెలుగులో మాత్రం 'రాజమౌళి వారణాసి' పేరుతో రిలీజ్ చేయనున్నట్లు సమాచారం. మిగిలిన అన్ని భాషల్లో 'వారణాసి' పేరుతో దీనిని తీసుకురానున్నారు. ఈ సినిమాలో రుద్ర పాత్రలో మహేష్ బాబు కనిపించనున్నారు. మందాకినిగా ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో పృథ్వీరాజ్ కనిపించనున్నారు. ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందిస్తున్నారు. 2027లో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నారు.

రూ.2 లక్షలకు టిక్కెట్ కొన్న బాలకృష్ణ అభిమాని

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'అఖండ 2: తాండవం' డిసెంబర్ ఐదో తేదీన విడుదల కానుంది. ఇప్పటికే ఓవర్సీస్‌కి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. జర్మనీలో నివసిస్తున్న ఎన్ఆర్ఐ, బాలకృష్ణ రాజశేఖర పర్వపల్లి రూ.2 లక్షలు చెల్లించి మరీ 'అఖండ 2' సినిమా టికెట్‌ను కొనుగోలు చేశారు. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.

సూర్య తండ్రికి గౌరవ డాక్టరేట్

సూర్య, కార్తి తండ్రి సీనియర్ నటుడు, చిత్రకారుడు శివకుమార్‌ను ఇటీవల 'జయలలిత మ్యూజిక్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ' గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. తమిళనాడు సీఎం స్టాలిన్ చేతుల మీదుగా ఆయన ఈ పట్టాను అందుకున్నారు. శివకుమార్ తమిళంలో దాదాపు 175 చిత్రాలలో నటించారు. ఆయన హీరోగా నటించిన పలు చిత్రాలు తెలుగులో రీమేక్ కాగా కృష్ణ, చంద్రమోహన్ వాటిల్లో నటించారు. తన తండ్రి శివ కుమార్‌కు గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల కార్తీ హర్షం వ్యక్తం చేశారు.

ఫైనల్‌కు భారత్

- చివరి లీగ్ మ్యాచ్‌లో కెనడాపై 14-3తో గెలుపు
- నేడు టైటిల్ కోసం బెల్జియంతో ఢీ
- సుల్తాన్ అజ్లాన్ షా హాకీ టోర్నీ

ఇంపో(మలేషియా): సుల్తాన్ అజ్లాన్ షా హాకీ టోర్నమెంట్ ఫైనల్లోకి భారతజట్టు దూసుకెళ్లింది. శనివారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు 14-3గోల్స్ తేడాతో కెనడాపై ఘన విజయం సాధించింది. డిఫెండర్ జుగ్‌రాజ్ సింగ్ నాలుగు గోల్స్ కొట్టాడు. ఇందులో మూడు గోల్స్ పెనాల్టీ కార్నర్ ద్వారా, మరో గోల్ పెనాల్టీ స్ట్రోక్ ద్వారా సాధించాడు. అభిషేక్, అమిత్ రోహిదాస్, రాజిందర్ సింగ్ రెండేసి గోల్స్‌తో మెరిసారు. అలాగే సెల్వం కార్తీ, నీలకంఠ శర్మ, సంజయ్, దిల్‌ప్రీత్ సింగ్ ఒక్కో గోల్ కొట్టి భారతజట్టు గెలుపులో కీలకపాత్ర పోషించారు. భారత జట్టు కోచ్ గ్రెగ్ ఫుల్టన్ మాట్లాడుతూ.. కెనడాపై గెలుపుతో ఫైనల్‌కు చేరినా.. టైటిల్ కొట్టడమే తమ ముందున్న ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నాడు. ఈ గెలుపుతో భారతజట్టు టాప్-2లో నిలిచి ఫైనల్‌కు చేరింది. 1, 2 స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య టైటిల్ పోరు ఆదివారం జరగనుంది. ఫైనల్లో భారతజట్టు పటిష్ట బెల్జియంతో తలపడనుంది. లీగ్ దశలో భారతజట్టు బెల్జియం చేతిలో 3-4గోల్స్ తేడాతో పరాజయం పాలైన సంగతి తెలిసిందే. ఇతర లీగ్ మ్యాచ్‌ల్లో బెల్జియం జట్టు 5-1గోల్స్ తేడాతో న్యూజిలాండ్‌ను, కొరియా జట్టు 4-3గోల్స్‌తో మలేషియా చిత్తుచేశాయి.

లీగ్ దశ ముగిసిన తర్వాత పాయింట్ల పట్టిక...

	జట్టు	మ్యా	గె	ఓ	డ్రా	చే.వ్య.	పా
1.	బెల్జియం	5	4	1	0	17	13
2.	భారత్	5	4	0	1	13	12
3.	న్యూజిలాండ్	5	2	1	2	-1	7
4.	మలేషియా	5	1	1	3	-9	4
5.	కెనడా	5	1	1	3	-13	4
6.	కొరియా	5	1	0	4	-7	3

రో-కో పైనే ఆశలు

- నేడు దక్షిణాఫ్రికాతో తొలి వన్డే
- మధ్యాహ్నం 1.30గం॥ల నుంచి

రోహిత్

కోహ్లి

రాంచీ: టెస్ట్ సిరీస్‌ను చేజార్చుకున్న టీమిండియా.. ఇక వన్డే సిరీస్‌పై దృష్టి సారించింది. టెస్టుల్లో వైట్‌వాష్‌కు గురై పలు విమర్శలను ఎదుర్కొంటున్న టీమిండియా.. వన్డే సిరీస్ చేజిక్కించుకుంటేనే వారి విమర్శలకు బ్రేక్ పడనుంది. ఈ క్రమంలో సఫారీలతో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి వన్డే రాంచీ వేదికగా జరగనుంది. టెస్టులకు దూరంగా ఉన్న రోహిత్ శర్మ(రో), విరాట్ కోహ్లి(కో) వైట్‌బాల్ సిరీస్‌లో బరిలోకి దిగుతున్నారు. 2026 టి20 ప్రపంచకప్, 2027లో ఐసిసి వన్డే ప్రపంచకప్ ఉన్న క్రమంలో టీమిండియాకు ప్రతి వైట్‌బాల్ సిరీస్ కీలకంగా మారింది. అలాగే సీనియర్ ఆటగాళ్ల రోహిత్, విరాట్ కోహ్లి వారి వారి ఫామ్‌లను నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. వీరిద్దరి గైర్హాజరీలో టీమిండియా స్వదేశంలో టెస్ట్ సిరీస్ కోల్పోయిందని, వారిద్దరి టెస్టులకు గుడ్‌బై చెప్పకుండా వుంటే ఫలితం మరోలా ఉండేదనే వాదన ముందు కొచ్చింది. కోచ్ గౌతం గంభీర్ ఒత్తిడి కారణంగానే వారిద్దరు టెస్టులకు రాజీనామా చేయాల్సి వచ్చిందని, యువ క్రికెటర్లకు ప్రాధాన్యతనిచ్చే క్రమంలోనే వీరిచేత పట్టుబట్టి టెస్టులకు రాజీనామా చేయించినట్లు వార్తలు ఈ మధ్య ఎక్కువయ్యాయి. ఏది ఏమైనా.. రెడ్‌బాల్ సిరీస్‌ను చేజార్చుకున్న టీమిండియా.. స్వదేశంలో వైట్‌బాల్‌లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది.

ఏడు మార్పులతో టీమిండియా..

దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో భారీ మార్పులకు బిసిసిఐ తెరలేపింది. గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వైట్‌బాల్ సిరీస్‌కూ దూరం కావడంతో వన్డే సిరీస్ పగ్గాలు కెఎల్ రాహుల్‌కు అప్పగించిన బిసిసిఐ.. ఏడు మార్పులకు తెరలేపింది. వన్డే సిరీస్‌కు 15మందితో కూడిన జట్టును బిసిసిఐ ప్రకటించింది. రోహిత్, కోహ్లి, తిలక్ వర్మ, హర్షిత్ రాణా, గైక్వాడ్, ప్రసిద్, అర్ష్‌దీప్‌లకు చోటు కల్పించిన బిసిసిఐ.. టెస్టుల్లో ఆడిన గిల్, సాయి సుదర్శన్, పడిక్కల్, బుమ్రా, అక్షర్, సిరాజ్, ఆకాశ్ దీప్‌లను ప్రక్కన బెట్టింది. రోహిత్, కోహ్లిలకు వన్డేల్లో చోటు తప్పనిసరి.

జట్లు(అంచనా)...

ఇండియా: కెఎల్ రాహుల్(కెప్టెన్, వికెట్ కీపర్), రోహిత్, కోహ్లి, జైస్వాల్, తిలక్ వర్మ, పంత్(వికెట్ కీపర్), సుందర్, గైక్వాడ్, జడేజా, కుల్దీప్/ప్రసిధ్, అర్ష్‌దీప్.

దక్షిణాఫ్రికా: బవుమా(కెప్టెన్), మార్‌క్రమ్, రికెల్టన్, ముల్డర్, జోర్జి, స్టబ్స్, వెర్రెయనె(వికెట్ కీపర్), యాన్సెన్, బోచ్, హార్మర్, మహరాజ్.

షెడ్యూల్...

30(ఆది): తొలి వన్డే (రాంచీ)
03(బుధ): రెండో వన్డే (రాయ్‌పూర్)
06(శని): మూడో వన్డే(విశాఖ)

సచిన్ 'ఆల్‌టైమ్ రికార్డు'పై కన్నేసిన కోహ్లి..!

టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లి వన్డేలో మరో శతకం సాధిస్తే.. అత్యధిక సెంచరీలు కొట్టిన సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 'ఆల్‌టైమ్ రికార్డు'ను సమం చేస్తాడు. అలాగే 64 పరుగులు చేస్తే.. ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో10 వేల పరుగుల క్లబ్‌లో చేరుతాడు. ప్రస్తుతం కోహ్లి ఖాతాలో 9,936 పరుగులు ఉండగా.. మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 7,669 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. సచిన్ టెండూల్కర్ టెస్టుల్లో 51 సెంచరీ, వన్డేల్లో 49 సెంచరీలు చేయగా.. కోహ్లి వన్డేలో 50 శతకాలు, వన్డేల్లో 29 శతకాలతో రెండోస్థానంలో కొనసాగుతున్నాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68